# కరీంనగర్ వార్త

సోమవారం 30, జనవరి 2023 | 16 పేజీలు

## రాష్ట్రంలో రాబోయేది పేదల సంక్షేమ రామ రాజ్యమే



2లో...

# మోడల్ మాంచెస్టర్‌లో మంచినీటి కొరత

- కానరాని మిషన్ భగీరథ
- నల్ల సూర్యులపై చిన్న చూపు
- మూడు వందల కిలోమీటర్ల దూరంలో ముప్పై అంతస్తులపైన 24గంటల పంపులు
- కాళేశ్వరం వచ్చింది.. కష్టాలు తెచ్చింది



2లో..

**గోదావరిఖని, ప్రభాతవార్త:** మోడల్ మాంచెస్టర్‌గా పేరు గాంచిన గోదావరిఖని పట్టణంలో తాగునీటికి కార్మికులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వేల కిలోమీటర్ల దూరంలో ఉన్న కోట్లాది మందికి తాగునీటిని అందిస్తున్నట్లు గొప్పలు చెప్పుకుంటుంది. మిషన్ భగీరథ పథకానికి ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు వెచ్చించినప్పటికీ సింగరేణి కార్మికులకు మాత్రం ఈ పథకం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం వహిస్తుందో అంతుపట్టని ప్రశ్నగా మిగులుతుంది.




రూ.136 కోట్ల నిధుల మంజూరుతో రోళ్లవాగు

# ఆధునీకరణ పూర్తి

- రాష్ట్రంలో 46 వేల చెరువులు బాగు చేసుకున్నాం
- 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తున్న ఘనత సిఎం కేసీఆర్‌దే
- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్
- గత ప్రభుత్వం రోళ్లవాగుకు చేసింది శూన్యం
- జగిత్యాల నియోజకవర్గంలో 63 వేల ఎకరాలు పంట సాగు
- సంక్షేమ పథకాలలో బిజెపిది ఒక్క రూపాయి లేదు
- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్
- బీర్‌పూర్‌లో బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న మంత్రి, ఎమ్మెల్యే, లైబ్రరీ చైర్మన్, జెడ్పిచైర్‌పర్సన్‌లు



2లో..

**బీర్‌పూర్,ప్రభాతవార్త :** రూ.136 కోట్ల నిధుల మంజూరుతో రోళ్లవాగు ప్రాజెక్టు ఆధునీకరణ పూర్తి చేసుకున్నామని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండల కేంద్రంలో ఆదివారం బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్, జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్, లైబ్రరీ చైర్మన్ డా.చంద్రశేఖర్‌గౌడ్ పాల్గొన్నారు.

## గోదావరిఖని చౌరస్తాలో

# దారుణ హత్య



2లో...

**గోదావరిఖని, ప్రభాతవార్త:** గోదావరిఖని నడి చౌరస్తాలో ఆదివారం రాత్రి 9గంటల ప్రాంతంలో మంథని సుమన్ రౌడీషీటర్‌ను (39) ఇద్దరు యువకులు దాడి చేసి కొడవళ్లతో నరికి కిరాతకంగా హత్య చేశారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తా సిగ్నల్స్ ఏరియాలో ఈ సంఘటన జరగడం పట్టణంలో సంచలనం సృష్టించింది.

# దళిత బంధు దేశానికే ఆదర్శం

- దళిత బంధుతో దళితుల ఆర్థిక అభివృద్ధి
- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** దళిత బంధు దేశానికే ఆదర్శమని, దళిత బంధుతో దళితుల ఆర్థిక అభివృద్ధి చెందుతారని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల పట్టణ 15వ వార్డులో రాయికల్ మండలం ఉప్పుమడుగు గ్రామానికి చెందిన కుర్రమల్ల జగదీష్‌కు దళిత బంధు ద్వారా మంజూరైన ఓం శార్వాణి స్టేషనరీ, బుక్ డిపో, లేడిస్ ఎంపోరియం షాప్‌ను ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ప్రారంభించారు.



16లో...

# డైరెక్టర్లు ఇంటర్వ్యూకి దొరకని సీఎస్ అపాయింట్మెంట్.?

మొదటి పేజీ తరువాయి...

అయితే 27న రాష్ట్ర సీఎస్ 5గురు కన్‌ఫర్డ్ ఐఏఎస్‌ల దృష్ట్యా 25మంది ఐఏఎస్‌లతో ఉన్న ఇంటర్వ్యూల్లో పాల్గోనే షెడ్యూల దృష్ట్యా సమయం కుదరకపోవడంతో రాష్ట్ర సీఎస్ అపాయింట్మెంట్ చివరి క్షణంలో దొరకలేదని వీశ్వసీయవర్గాల సమాచారం. అయితే ఈక్రమంలో డైరెక్టర్ల ఎంపికలో పాల్గోనేందుకు.? 27న ఉదయం కోల్‌ఇండియా (ఢీల్లీ) నుంచి హైదారాబాద్‌కి రావాల్సిన (బొగ్గు మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి) కోల్ ఇండియా అడిషనల్ సెక్రటరీ (ఐఏఎస్) మద్దిరాల నాగరాజు.? షెడ్యూల్ కూడా సిద్ధంమైనట్లు సమాచారం. కానీ చివరి క్షణంలో సీఎస్ అపాయింట్మెంట్ దొరకలేదనే సమాచారంతో కోల్‌ఇండియా సెక్రటరీ మద్దిరాల నాగరాజు.?(ఐఏఎస్) కూడా తన పర్యటనకు సంబంధించిన షెడ్యూల్‌ను రద్దు చేసుకున్నట్టు సింగరేణిలో అధికార వర్గాల్లోంచి వీశ్వసనీయంగా తెలుస్తోంది. అదే విధంగా రేపు సోమవారం 30న రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి నేతత్వంలో సింగరేణి సీఎండీ, కోల్ ఇండియాలోని బొగ్గు శాఖలోని సెక్రటరీ, వివిధ డైరెక్టర్ల కమీటీ సమక్షంలో ఇంటర్వ్యూ నిర్వహించనున్నారని తెలిసింది. అయితే సంస్థలో సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ సంస్థ అభివృద్ధిలో క్రమశిక్షణతో పనిచేస్తున్నారని గతంలోనే పేర్కోన్న ఇద్దరు



జీయంలు ఏఎల్‌పి జీయం ఏఎన్‌విని డైరెక్టర్ ఆపరేషన్‌గా, అదే విధంగా మణుగూరు జీయం జీవిఆర్‌ని డైరెక్టర్ పిపిగా నియమించి సంస్థ అభివృద్ధిలో వారిపై మరింత బాధ్యతను పెట్టాలని కార్మికుల్లోంచి వివిధ కార్మిక నాయకుల్లోంచి అభిప్రాయం వ్యక్తంమైతుంది. అదే విధంగా వీరినే అన్ని కోణాల్లో ఇంటర్వ్యూ నిర్వహించి ఎంపిక చేస్తారో వేచి చూద్దాం.

# ఆయిల్ ఫామ్ సాగు రైతులకు అండగా తెలంగాణ ప్రభుత్వం



మొదటి పేజీ తరువాయి...

ఈ సందర్భంగా మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ ఆయిల్ సాగుతో రైతన్నలకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. తెలంగాణ ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహించడం కెసిఆర్ ముందు చూపుకు నిదర్శనం అని తెలిపారు. వినూత్నమంగా నూతన వ్యవసాయంలో భాగంగా ఆయిల్ పామ్ సాగు చేయడం ఒక శుభపరిణామం అని మంత్రి అన్నారు. కేసిఆర్ ముఖ్యమంత్రి అయ్యాక నూతన వ్యవసాయ విధానాన్ని ప్రవేశపెట్టాక తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు,చిన్న కమతాలలో పెద్దపెద్ద ఆదాయాలు రావడం చూస్తున్నామని తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగుతో రైతాంగానికి అన్ని



విధాలుగా ప్రయోజనం ఉంటుందన్నారు.చెరుకు,వరి మినహా అన్ని పంటలను ఇందులో అంతర పంటలుగా సాగు చేయొచ్చన్నారు.అంతర పంటల సాగుతో రైతులు అదనపు ఆదాయం పొందొచ్చన్నారు. జగిత్యాల జిల్లాలో ఫామ్ ఆయిల్ సాగుకు రైతులు స్వచ్ఛందంగా ముందుకు రావాలని మంత్రి కోరారు.ఆయిల్ ఫామ్ సాగులో జగిత్యాల జిల్లా మిగితా జిల్లాలకు ఆదర్శంగా నిలపాలన్నారు. ఉద్యాన, ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలో ఆయిల్‌ఫామ్ సాగుపై జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం గొల్లపల్లి మండలం అబ్బాపూర్ గ్రామంలో, పెగడపల్లి సింగిల్ విండో చైర్మన్ వోరుగంటి రమణారావు వ్యవసాయ క్షేత్రంలో ఆదివారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.రవి, జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్, గొల్లపల్లి ప్యాక్స్ చైర్మన్ రాజసుమన్‌రావు, రమణరావు, ఎంపిపి శంకర్,జెడ్పిటిసి జలేంధర్,వైస్ ఎంపిపి సత్యం, మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమండ్లు, వైస్ చైర్మన్ లింగారెడ్డి,గొల్లపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షులు రమేష్, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, పట్టణ అధ్యక్షులు జలేంధర్, అశోక్‌రావు, అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికతను పెంపొందించుకొని సన్మార్గంలో నడవాలి : మంత్రి హరీష్‌రావు

## కాకతీయుల నాటి పర్వతాల శివాయలం పునర్ ప్రతిష్టాపన – పాల్గొన్న మంత్రులు, ఎమ్మెల్యేలు



**పర్వతగిరి, జనవరి 28, ప్రభాతవార్త**

ప్రతి వ్యక్తి ఆధ్యాత్మిక చింతనను పెంపొందించుకొని సన్మార్గంలో ప్రయణించడం ద్వారా విలువతలో కూడిన జీవితాన్ని జీవించగలడని ఆర్థిక, వైద్యారోగ్య మంత్రి హరీష్‌రావు అన్నారు. శనివారం ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆద్వర్యంలో వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గం పర్వతగిరిలో నిర్వహిస్తున్న చారిత్రాత్మక పర్వతాల శివాలయం ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న ఆర్థిక వైద్యారోగ్య మంత్రి హరీష్‌రావు, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, గాయత్రి రవి, పసునూరి దయాకర్, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్, ఎమ్మెల్యేలు ఆరూరి రమేష్, నన్నపునేని నరేందర్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ గొప్ప కార్యక్రమం కోసం నడుం భిగించిన కల్లెడ రామ్మోహన్‌రావు మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు. ఆలయాన్ని అద్భుతంగా నిర్మించారు. 850 ఏళ్ల నాటి జీర్ణావస్థలో ఉన్న శివాలయాన్ని పునంృప్రతిష్ట చేయడం గొప్ప విషయం జీర్ణావ్యవస్థలో ఉన్న ఒక్క దేవాలయం పునర్ ప్రతిష్ట చేయడం అంటే, 100 కొత్త దేవాలయాలకు నిర్మించినట్లు సమానం. అంత గొప్ప ప్రతిష్ట. కాకతీయుల నాటి ఈ దేవాలయం పునర్ ప్రతిష్ట చేయడం ఎంతో గొప్ప విషయం. రాష్ట్ర ప్రజలందరికీ ఆ శివుడి ఆశిస్సులు ఉండాలని కోరుకుంటున్నాను. రామ్మోహన్‌రావు లాంటి వారు ఎంతో మంది ఎటువంటి రాజకీయాలకు తావు లేకుండా స్వచ్ఛందంగా సొంత డబ్బులతో తమ సమయాన్ని వెచ్చించి మనసును బెట్టి ఇంత గొప్ప కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. రామ్మోహన్‌రావు ఎర్రబెల్లి దయాకర్‌రావు కోరిక మేరకు ఈ ప్రాంతం పుణ్యక్షేత్రముగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు.

**మంత్రి ఎర్రమెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ....**

కాకతీయుల కట్టిన శివాలయాలు జిల్లాలో చాలా ఉన్నాయి. సీఎం కేసిఆర్ పూర్వ వైభవం తీసుకువచ్చారన్నారు. రామప్ప, లక్నవరం, వెయ్యి స్థంబాల గుడిని అభివృద్ధి చేశారు. ఇంకా అనేక దేవాలయాలు ఉన్నాయి. వాటిని కూడా అభివృద్ధి చేయాలనీ కోరుతున్నా. ఇందుకు హరీష్‌రావు చొరవ చూపాలని కోరుతున్నారు. 850 ఏళ్ల చరిత్ర ఉంది. ఈ దేవాలయానికి టూరిజం హబ్‌గా ఈ ప్రాంతం కావాలని కోరుతున్నా.. ఈ ప్రతిష్టాపన కోసం ఎంతో మంది కష్టపడ్డారన్నారు. వేద పండితులు కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పథకాలపై జిల్లా కలెక్టర్ సమీక్ష





**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:**

జిల్లా కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్‌హాల్‌లో అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌తో కలిసి జిల్లాలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పథకాలపై జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య శనివారం సుదీర్ఘ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల మండలాలు, జిల్లాలోని వివిధ ప్రాంతాలలోని రెడ్ చిల్లిసాగు చేస్తున్న రైతులకు ఇబ్బందులు లేకుండా సాగుచేసిన మిర్చిని కొనుగోలు చేయుటకు సెర్ప్, లింప్‌ప్లాంట్, ఒప్పందం మేరకు వాటి ద్వారా మార్కెటింగ్ ఎగుమతులు చేయుటకు ఏర్పాటు చేయాలని అన్నారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, స్త్రీ నిధి సహకార సంస్థతో పాలకుర్తి నియోజకవర్గంలోని ఆరు మండలాల్లోని స్వయం సహాయక మహిళల, ఉపాధి, ఉద్యోగ అవకాశాల కోసం ఉచిత కుట్టుశిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ కార్యక్రమాల ద్వారా మూడువేల మందికి లబ్ధి చేకూరుతుందని తెలిపారు. ఇప్పటికే జరుగుతున్న పది శిక్షణ కేంద్రాల ద్వారా శిక్షణ పొందుతున్న స్వయం సహాయక మహిళా బృందాలు శిక్షణపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం చిన్న పట్టణాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తూ నిధులు కేటాయిస్తు పట్టణాల సుందరీకరణ పనులు చేయుటకు ముందు ఉండడం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగానే పట్టణంలోని హైదరాబాద్ రోడ్, హన్మకొండ, సూర్యాపేట, సిద్దిపేట రోడ్డుల విస్తరణ వివిధ అభివృద్ధి పనులు లైటింగ్ చేపట్టామని జనగామ పట్టణ జంక్షన్‌లో ఏర్పాటు చేయబోయే సుందరీకరణ పనులు వేగం పెంచాలని పట్టణంలో గ్రీనరీ పెంపొందించాలని, ఐ లవ్ జనగామ అనే సింబల్‌ను ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఉపాధ్యాయుల బదిలీలలో ప్రభుత్వం సూచనల మేరకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆన్‌లైన్ పద్ధతి ద్వారా సమాంతరంగా పదోన్నతులు, బదిలీలు చేయుటకు జాబితా ప్రదర్శించామని సీనియార్టి ప్రకారంగా 70శాతం , 30శాతం రేషో ప్రకారం పూర్తిగా పారదర్శకంగా ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు కమిటీని ఏర్పాటు చేసి ఈ ప్రక్రియ చేపడుతామని అన్నారు. మహాశివరాత్రి పర్వదినం నాటికి భక్తుల సౌకర్యార్థం పాలకుర్తి దేవాలయ అభివృద్ధి పనులు కళ్యాణ మండపం, రోడ్ల విస్తరణ, గ్రీనరీ, ప్లాంటేషన్ తదితర పనులు పూర్తి చేయాలని అన్నారు. జిల్లాలో జరుగుతున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు పర్చడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని, ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో జి.రాంరెడ్డి, డీపీవో వసంత, డీఏవో వినోద్‌కుమార్, జిల్లా టూరిజం అధికారి గోపాలరావు, డీఈవో రాము, మున్సిపల్ కమిషనర్ రజిత,డీఈ చంద్రమౌళి, ఈఈఆర్ అండ్ బి హుస్సేన్, జిల్లా పరిశ్రమల అధికారి రమేష్, జిల్లా హార్టికల్చర్ ఆఫీసర్ కెఆర్.లత, డీఎం మార్కెటింగ్, నాగేశ్వర శర్మ, ఏపీడీ నూరుద్దీన్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గజ్జె పూజ మహోత్సవం

**రఘునాథపల్లి, జనవరి28 ప్రభాతవార్త :**

మండలకేంద్రంలోని ఆర్యవైశ్య భవన్‌లో శ్రీచంద్రకళ నిలయం జనగామ వారి భరత నాట్య గురువు పెరిని సంతోష్ ఆధ్వర్యంలో బాలికలకు సామూహిక గజ్జపూజ నిర్వహించారు. భరతనాట్యం, పెరణి, కూచిపూడి నాట్యప్రవేశంలో భాగంగా శనివారం నాట్య గురువు సంతోష్ గజ్జెపూజ నిర్వహించారు. ఈసందర్భంగా భరతనాట్యం, పెరణి నాట్యం యొక్క విశిష్టతను ఆయన వివరించారు. కార్యక్రమంలో జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పోకల శివకుమార్, శత్రశి రాములు, రాంబాబు, ఆంజనేయులు, శత్రశి రాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# శివ మాలధారణలతో కిటకిటలాడుతున్న శివాలయాలు

సుల్తానాబాద్, ప్రభాతవార్త :

శివదీక్ష మాఘమాసంలో మొదలై మహాశివరాత్రి వరకు కొందరు మహా మండల దీక్ష 108రోజులు, మండల దీక్ష 41రోజులు, అర్థ మండల దీక్ష 21రోజులుమాలను శివ భక్తులు ధరిస్తారు. శివదీక్షను ధరించిన భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో కఠోర నియమాలతో మాలను ధరించి శివుని ఆరాధిస్తారు. శివరాత్రికి ముందు మాలను ధరించి శివరాత్రి మరుసటి రోజు శివ భక్తులు తమకు ఇష్టమైన శ్రీశైలం, అరుణాచలం, వేములవాడ, కాశి, తదితర పుణ్యక్షేత్రాలకు వెళ్లి శివుడిని దర్శించుకుని అక్కడే మాలను విరమణ చేస్తారు. దీక్షలలో అత్యుత్తమైనది శివదీక్ష. సుల్తానాబాద్ మండలంలోని కనుకుల గ్రామంలో



పార్వతి మహాదేవ శివాలయంలో అర్చకులు మహదేవ శర్మ ఆధ్వర్యంలో రథ సప్తమి రోజున శివ భక్తులు శివదీక్ష తీసుకున్నారు. శివమాల ధారణలతో శివాలయాలు కిట కిట లాడుతున్నాయి. లయకారుడైన శివుడి రూపం ధరిస్తే మోక్షం కలుగుతుందని భక్తుల నమ్మకం, అందుకే శుభకరుడైన మహా శివుడిని భక్తులు కొలుస్తారు.

## నేరాలు-దారుణాలు



## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

బుగ్గారం,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రానికి చెందిన ఉపారపు దానియల్ (40) చిన్నాపూర్ గ్రామంలోని పిల్లిగుండ్ల గుట్ట వద్ద చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. సంఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీసులు వివరాల ప్రకారం దానియల్ నిత్యం కూలి పనిచేసి జీవించేవాడని, అతనికి ఇద్దరు పిల్లలు, బార్య ఉన్నారని శవాన్ని శవ పంచనామా నిమిత్తం జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు బుగ్గారం ఎస్సై అశోక్ తెలిపారు.

## జమ్మికుంట మండల గ్రామ రెవెన్యూ సహాయకుల నూతన కార్యవకర్గం ఎన్నిక

### -- గ్రామ రెవెన్యూ సహాయకుల మండల అధ్యక్షునిగా కూతురు సంజీవ్

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట మండల గ్రామ రెవెన్యూ సహాయకుల నూతన కార్యవర్గాన్ని స్థానిక తహశీల్దార్ కార్యాలయం ప్రాంగణంలో ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జమ్మికుంట మండల రెవెన్యూ సహాయకుల సంఘం అధ్యక్షునిగా కూతురు సంజీవ్, ఉపాధ్యక్షురాలుగా భోగం తరంగిణి, కోశాధికారిగా మ్యాకమల్ల నవీన్, కార్యవర్గ సభ్యులుగా బిట్ల రమేష్, విజయగిరి, రాజేందర్, కుర్రె నరేష్, నమ్మకాయల రాజు, కొలుగూరి మేరిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గం మాట్లాడుతూ.... మాపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్న గ్రామ రెవెన్యూ సహాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండలంలోని గ్రామ రెవెన్యూ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాధితురాలకు చిన్ననాటి స్నేహితుల చేయూత

### -రూ.50 వేలు నగదును అందజేసిన స్నేహితులు

కోనరావుపేట,ప్రభాతవార్త



చిన్ననాటి స్నేహితురాలకు కష్టం వచ్చిందని,తెలుసుకోని అండగా ఉంటామని ముందుకు వచ్చారు. ప్రార్థించే పేదువుల కంటే, సాయం చేసే చేతులు మిన్న అన్న చందంగా స్నేహితులందరూ కలిసి కష్టంలో ఉన్న స్నేహితురాలుకు రూ.50 వేల నగదును అందజేశారు. కోనరావుపేట మండల కేంద్రానికి చెందిన మందాల మమత భర్త సంతోష్‌కు రెండు కిడ్నీలు చెడిపోయి,మంచం పట్టాడు. ఈ విషయం తెలుసుకున్న నిమ్మపల్లిలో పదో తరగతి వరకు చదువుకున్న 2005-06 బ్యాచ్‌కు చెందిన స్నేహితులు కలిసి, మమతకు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా మండల వైస్ ఎంపీపీ వంగపల్లి సుమలత మాట్లాడుతూ మమత తమతో చదువుకుందని, తనకు కష్టం వస్తే తామంతా అండగా ఉంటామని ముందుకు రావడం జరిగిందన్నారు. ఈ ఆర్థిక సాయంతో పాటు భవిష్యత్తులో ఎలాంటి ఆపద వచ్చిన తాము అండగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. కాగా తోటి స్నేహితులు ఆపదలో ఇలా అండగా ఉండడంతో మమత కన్నీటి పర్యంతమైంది. ఆమె వెంట కాంగ్రెస్ యూత్ నాయకుడు భూమేష్‌తో పాటు యువకులు ఉన్నారు.

## గ్రామ దేవతపోచమ్మ గుడికి శంకుస్థాపన

ప్రభాతవార్త,గంగాధర.



గంఆధర మండలం ర్యాలపల్లి గ్రామ పంచాయితీ కురుమపల్లిలో దేవత పోచమ్మ గుడికి కురుమ సంఘం ఆద్వర్యంలో శంకుస్థాపన చేసినట్లు సంఘం అధ్యక్షులు మొట్టే ఓదేలు ఆదివారం తెలిపారు. గ్రామ దేవతగా కొలిచే పోచమ్మ గుడి నిర్మాణంలో బాగస్వాములు అయిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞత తెలిపారు. ఈకార్యక్రమంలో సంఘం ప్రధానాకార్యదర్శి కమాలకర్ కురుమ సంఘం కరీంనగర్ అధ్యక్షులు విజయ:కుమార్ కురుమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## చిరుతల రామాయణ కళాకారులకు పదివేల ఆర్థిక సాయం అందజేసిన బొద్దుల

ఎలిగేడు,ప్రభాతవార్త :



మరుగున పడుతున్న చిరుతల రామాయణాన్ని ముందు తరాలకు అందించేందుకు చిరుతల రామాయణ కళాకారులు శిక్షణ తీసుకోవడం అభినందనీయమని కేసీఆర్ సేవాదలం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ అన్నారు. ఆదివారం జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో పోచమ్మ పూజా కార్యక్రమంలో పాల్గొని కళాకారులకు పదివేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 7000 సంవత్సరాల క్రితం త్రితయుగంలో జరిగిన రామయాణననన గాథను భవిష్యత్ తరాలకు అందించాలనే తపనతో కళాకారులకు శిక్షణ ఇస్తున్న సత్తార్ బాయ్‌ని అభినందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు చాతల్లకాంతయ్య, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు దండ వెంకటేశ్వర్లు సొల్లు శ్యామ్,లింగయ్య, అంజయ్య, స్వామి,లచ్చయ్య,కాంతయ్య, కళాకారులు,మహిళలు పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

కమాన్‌పూర్, ప్రభాతవార్త.

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కమాన్‌పూర్ సర్పంచ్ నీలం సరిత శ్రీనివాస్ పిలుపునిచ్చారు. నేటి నుంచి ప్రజల సౌకర్యార్థం కమాన్‌పూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించబడుతుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.


## బహుజన వాదానికి బిఆర్ఎస్‌కు సంబంధం ఏంటి ?

మంథని - ప్రభాతవార్త

బహుజన వాదానికి బిఆర్ఎస్ పార్టీకి ఏం సంబంధం ఉంటుందని కాం గ్రెస్‌పార్టీ బిసిసెల్ నియోజకవర్గం అధ్యక్షుడు గోటికార్ కిషన్ ఒక ప్రకటనలో తెలిపారు. తమ నాయకుడు ఎమ్మెల్యే శ్రీధర్‌బాబును ప్రతిసారి బిఆర్ఎస్ నాయకుడు కులం పేరుతో ధూషించటం సరికాదని అదేవిధంగా బహుజన వాదం బిఆర్ఎస్ పార్టీకి స్వంతం కాదని బిఆర్ఎస్ పార్టీ దొరల పార్టీ అని ఆయన అన్నారు. బహుజన వాదం పేరుతో ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు పట్ల అనుచితంగా మాట్లాడితే తాము సహించేది లేదని నియోజకవర్గం ప్రజలకు ఎవరు ఏమిటో అంతా తెలుసునని ఆయన అన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు సరైన తీర్పు ఇస్తారని ఆయన అన్నారు.

## గడువు తీరిన శీతల పానీయాల విక్రయాలు

మంథని - ప్రభాతవార్త



మంథని పట్టణంలోని పలు దుకాణాల్లో గడువు తీరిన శీతల పానీయాలను విక్రయి స్తున్నారు. పట్టణంలోని కిరాణ దుకాణాల్లో, బేకరిల్లో, పాన్ షాపుల్లో గడువుతీరిన శీతల పానీ యాలతో పాటు తిను బండా రాలను విక్రయి స్తున్నారు. గడువుతీరిన శీతల పానీయాలను సేవించిన వారికి ఆరోగ్యం చెడిపోయే ప్రమాదం ఉంది. దీనిపైన ఫుడ్ ఇన్స్‌స్పెక్టర్, ఫుడ్ సేఫ్టీ అధికారులు దృష్టిసారించి గడవుతీరిన వాటిని విక్రయిస్తు వారిపైన చర్యలు తీసుకోవాలని మంథని ప్రజలు కోరుతున్నారు.

## శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం చైర్మన్‌గా గుర్రం మల్లారెడ్డి

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఎలిగేడు మండలం లాలపల్లి గ్రామాల్లోని శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం చైర్మన్‌గా గుర్రం మల్లారెడ్డిని రెండోసారి ఎన్నుకున్నట్లు పాలకవర్గం ప్రక టించారు. దేవస్థానం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ ప్రతి కార్యక్ర మాన్ని విజయవంతంగా నిర్వహి స్తున్నందున చైర్మన్‌గా రెండోసారి అవకాశం ఇచ్చారని తెలిపారు. సభ్యులుగా బద్దం మల్లారెడ్డి, సామ రాజేశ్వర్‌రెడ్డి, పెద్ది రాజేశం,ఏలేటి మల్లారెడ్డి,కోమటిరెడ్డి కిషన్‌రెడ్డి, గడ్డం మహిపా ల్‌రెడ్డిలను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి సింగిరెడ్డి, ఎల్లవ్వా, రాజేశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,తిరుపతిరెడ్డి, మహిపాల్‌రెడ్డి, కుమార్‌స్వామి, వెంకట్‌రెడ్డి,రాజేశ్వర్‌రెడ్డి లతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చేపలు పట్టడానికి వెళ్లి వ్యక్తి మృతి

ఎలిగేడు,ప్రభాతవార్త :

ఎలిగేడు మండల కేంద్రానికి చెందిన కోటరాజు 40 అనే వ్యక్తి శనివారం సాయంత్రం చేపలు పట్టడానికి ఇంటిలో నుండి వెళ్లి చెరువులో పడి మృతి చెందినట్లు జూలపల్లి ఎస్సై వెంకటకృష్ణ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం మృతుడు చేపలకు వెళ్లి ఎంతకు తిరిగి రాకపోవడంతో చెరువు దగ్గరికి వెళ్లి చూడగా చెప్పులు ఉండగా అనుమానంతో చెరువులో వెతికించగా శవం దొరికింది అన్నారు. మృతుడు భార్య కోట స్వప్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# సిద్దార్థ పాఠశాలలో ఘనంగా సరస్వతి హోమం

**చొప్పదండి ప్రభాతవార్త:**

చొప్పదండి పట్టణంలో 2023-24 విద్యా సంవత్సరంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న చొప్పదండి సిదార్థ పాఠశాలలో మాఘమాసం రథ సప్తమి సందర్భంగా సరస్వతి దేవి హోమాన్ని నిర్వహించారు. ప్రస్తుతం ఝూన్సీ పాఠశాలగా కొనసాగుతున్న విద్యా సంస్థలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. 2023-24 విద్యా సంవత్సరం నుండి ఇదే ఆవరణలో సిద్దార్థ నూతన బ్రాంచిని ఏర్పాటు చేసింది. కరీంనగర్ పట్టణంలో గత 30 వసంతాలుగా ఎందరో విద్యార్థులను తీర్చి దిద్దిన సిద్దార్థ విద్యా సంస్థలు చొప్పదండిలో అడుగు పెట్టాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగాణాన్ని బంతి పూలతో, మామిడి తోరణాలతో, రంగవల్లులతో అలంకరించి జ్ఞానాన్ని



అందించే సరస్వతి దేవిని రత్న సింహాసనం పైన అలంకరించగా వేద పండితుల చేత హోమము, శాస్త్రోయుక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్దార్థ విద్యా సంస్థల అకాడామిక్ డైరెక్టర్ దాసరి శ్రీపాల్ రెడ్డి దంపతులు ఈ హోమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజ మంత్రములతో అష్టోత్తర శతనామాలను అర్చించారు. పాఠశాల అకాడామిక్ డైరెక్టర్ దాసరి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ చొప్పదండి పట్టణంలో తమ నూతన బ్రాంచిని ప్రారంభిస్తున్నందుకు సంతోషంగా ఉందని అన్నారు. గ్రామీణప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే సంకల్పం తమ విద్యా సంస్థకు ఉందని తెలిపారు. ఈ అవకాశాన్ని చొప్పదండి పట్టణప్రాంత ప్రజలతో పాటు చుట్టూ ప్రక్కల గ్రామాల వారు వినియోగించుకోవాలని కోరారు.

చొప్పదండి ప్రభాతవార్త:

## రైతులు మొగి పురుగు వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

## జూలపల్లి వ్యవసాయ అధికారి ప్రత్యూష

**ఎలిగేడు,ప్రభాతవార్త :**



వరివేసిన నాట్లపై మొగి పురుగులు రాకుండా రైతులు వ్యవసాయ అధికారుల సలహాలు సూచనలు పాటించి తమ పంటలను కాపాడుకోవాలని జూలపల్లి వ్యవసాయ అధికారి ప్రత్యూష అన్నారు. శనివారం వడ్కాపూర్,కాచాపూర్ గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పంట పొలాలను పరిశీలించారు. రైతులు అప్రమత్తంగా ఉంటూ కార్బొ ఫ్రోన్ 3 జి గుళికలు ఫ్రీ పోనీల్ 3జి గుళికలు 10 కిలోల హైడ్లో క్లోరైడ్ ఫోర్ జి మందులను వాడాలని సూచించారు. ఏవో వెంట ఏఈఓ రాకేష్‌లు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి సర్పంచ్ పరామర్శ

### -- ఆర్థిక సహాయం

**వీణవంక, ప్రభాత వార్త:**



వీణవంక మండల కేంద్రానికి చెందిన రాయిశెట్టి గౌరయ్య శనివారం అనారోగ్యంతో మృతి చెందగా, సమాచారం అందుకున్న గ్రామ సర్పంచ్ నీల కుమార్ మృతుని ఇంటికి చేరుకుని మృతికి గల కారణాలను తెలుసుకుని ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట వార్డు సభ్యులు సంపత్, రాజు, రాయిశెట్టి శ్రీనివాస్, పిట్టల రవి, ఓదెలు, విష్ణు, సదానందం, కుమార్ రెడ్డి, సదానందంతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలపై ఎమ్మెల్యే రసమయి వినతి

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**

తమ సమస్యలు పరిష్కరించాలంటూ నియోజకవర్గంలోని వీవోఏలు మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ కు శనివారం విన్నవించారు. ఎల్ఎండీ కాలనీలోని క్యాంప్ కార్యాలయంలో రసమయిని కలిశారు. ఈ సందర్భంగా తమ సమస్యలపై వినతి పత్రం అందించారు. స్పందించిన ఎమ్మెల్యే సమస్యలను సిఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## జిల్లాలో ఉచిత కంటి ఆపరేషన్లు

**జగిత్యాల,ప్రభాతవార్త :**



పావని కంటి ఆసుపత్రి,ఆపి,రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఈ వారంలో జగిత్యాల నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన 36 మంది నిరుపేదలకు ఉచిత కంటి ఆపరేషన్లు నిర్వహించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,డా.విజయ్.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది,నాయకులు,జాన గోపి,బోగ అరవింద్ ఉన్నారు.

## దేవాలయంలో భక్తుల రద్దీ

**ధర్మపురి,ప్రభాతవార్త :**



రథసప్తమి పర్వదినం సందర్భంగా ధర్మపురి శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయాన్ని భక్తులు అధిక సంఖ్యలో దర్శించు కోవడంతో ఆలయంలో భక్తుల రద్దీ పెరిగింది. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు గోదావరి స్నానమాచరించిన అనంతరం శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయంతో పాటు అనుబంధ ఆలయాన్ని దర్శించుకొని పూజలు నిర్వహించారు. దేవాలయంలోని అన్ని ఆలయాల్లో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఈటల రాజేందర్ దిష్టిబొమ్మ దహనం

**వీణవంక, ప్రభాత వార్త:**



శుక్రవారం ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేయ డాన్ని ఖండిస్తూ శనివారం ఎంపిపి ముసిపట్ల రేణుక - తిరుపతి రెడ్డి ఆధ్వ ర్యంలో వీణవంక మండల కేంద్రంలో ఈటల రాజేందర్‌ను బిఆర్ఎస్ నాయకులు దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.... సిఎం కేసీఆర్ ప్రవేశపెడుతున్న పథకాలు చూసి ఉచిత పథకాలు ఎందుకని, తెలంగాణను అభివృద్ధి చేయకుండా అడ్డుకుంటున్న వ్యక్తి ఈటల రాజేందర్ అని అన్నారు. కేంద్రం నుంచి వచ్చే వాటా అడిగినందుకు ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం సరికాదన్నారు. గవర్నర్ తమిళసై పార్టీలకు అతీతంగా పనిచేయాలి తప్ప ఒక బిజెపికే కోవర్టుగా పనిచేయడం సరికాదని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నీల కుమారస్వామి, ఉప సర్పంచ్ భానుచందర్, ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు శ్రీనివాస్, కో ఆప్షన్ హమీద్, వార్డు మెంబర్లు బిక్షపతి, మహేష్, వెంకటరమణ, నాయకులు కర్ర గోపాల్ రెడ్డి, యాసీన్, రమేష్; పున్నం చందర్, శ్రీకాంత్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## ఉత్తమ ఉద్యోగులకు సన్మానం

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:**

కోరుట్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పని చేస్తున్న పలువురు ఉద్యోగులు ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికగా ఇటీవల జరిగిన గణతంత్ర



దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ సత్కరించారు.ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన డిఎల్‌పిఓ శంకర్,ఎపీఓ మమత,ఎఈ అదిత్య,సూపరింటెండెంట్ శ్రీనివాస్‌లను ఎంపీపీ తోట నారాయణ ,ఎంపీడీఓ పి. నీరజలు శనివారం శాలువలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు,పీఎసీఎస్ చైర్మెన్లు,సిబ్బంది పాల్గొన్నారు.

## సామూహిక శ్రీసత్యనారాయణ వ్రతాలు

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:**



మండలంలోని జోగిన్‌పల్లి గ్రామంలో గల శ్రీలక్ష్మి వెంకటేశ్వరస్వామి దేవాలయ వార్షికోత్సవల్లో భాగంగా సామూహిక శ్రీసత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు,అర్చన,అభిషేకలు చేశారు.సర్పంచ్ దుంపల నర్సు రాజయ్య,అర్చకులు,భక్తులు, పాల్గొన్నారు.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో భిక్షాటన

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**



పట్టణంలోని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో స్థానిక కార్గిల్ చౌరస్తా నుండి బస్టాండ్ వరకు బిక్షాటన కార్యక్రమం శనివారం చేపట్టారు. ఈసందర్భంగా ఏబీవీపీ నగర కార్యదర్శి మాడవేని సునీల్ మాట్లాడుతూ రాష్ట్రంలో సాగుతున్న కేసీఆర్ విద్యార్థి వ్యతిరేక, అవినీతి, అసమర్థ విధానాలకు నిరసిస్తూ విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. పెండింగ్‌లో ఉన్న రూ. 5వేల 3వందల కోట్ల ఫీజు రియంబర్స్‌మెంట్స్, స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలన్నారు. సంక్షేమ హాస్టల్‌లో జరుగుతున్న ఫుడ్ ఫాయిజన్‌పై హైకోర్టు సిట్టింగ్ జడ్జీచే విచారణ జరిపించాలని, 3వందల గురుకులాలకు నూతన భవనాలు నిర్మించి, మౌళిక వసతులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇంచార్జీ పవన్, వైస్ ప్రెసిడెంట్ సంజీవ్, మహాదేవ్, ప్రణయ్, శివ, వినయ్, సూరజ్, సాయిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గోవిందారంలో పశువైద్య శిబిరం

**మేడిపల్లి, ప్రభాతవార్త**

మండలంలోని గోవిందారం గ్రామంలో పశువైద్య శిబిరం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వెన్నెల మాట్లాడుతూ ఈ వైద్య శిబిరంలో గేదెలకు, ఆవులకు గర్భకోశ వ్యాధి చికిత్సలు, సూది పరీక్షలు, నట్టల మందులు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సహాయకులు భరత్‌కుమార్, గోపాల మిత్రులు దేవయ్య, రమేష్, మురళి, రైతులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త

# వృద్ధుల ఆత్మహత్యలపై విచారణ జరపాలి

## సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్‌కుమార్

జగిత్యాల టౌన్,(ప్రభాతవార్త) :



తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ వృద్ధుల ఆత్మహత్యలకు పాల్పడ్డా వారి మృతి పట్ల విచారణ జరిపించాలని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం జిల్లా కేంద్రంలో వృద్ధుల ఆత్మహత్యలు-అభద్రత, నివారణ అన్న అంశంపై తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో సంఘ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఆత్మహత్యల వంటి భాధకర నిర్ణయం తీసుకొని తమ జీవితానికి ముగింపు కోరుతున్న వారిలో ఎక్కువ మంది వృద్ధులే ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత కాలంలో వారి పోషణను కొందరు పిల్లలు పట్టించుకోకపోవడం వంటి వివరీత ధోరణులు కన్పిస్తు న్నాయన్నారు. ఆర్థిక, ఆరోగ్య సమస్యల ఒత్తిళ్లతో పరిణితితో మెలగాల్సిన వృద్ధులు తీరని అభద్రతకు గురవు తున్నారని, నివారించడానికి వారిని జాగ్రత్తగా చూసుకోవడం యువకులు, వారి పిల్లలతో సహా అందరి పవిత్ర కర్తవ్య మన్నారు. సీనియర్ సిటిజన్స్ ఎదుర్కొ ంటున్న సమస్యలను పరిష్క రించడానికి బలమైన ఫిర్యాదులు పరిష్కార యంత్రాంగం అత్యవ సరమని ప్రభుత్వం గుర్తించాలన్నారు. ఈ సమా వేశంలో సీనియర్ సిటిజన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపా ధ్యక్షులు పిసి హన్మంతరెడ్డి, బొల్లం విజయ్, ఎండి యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు అశోక్‌రావు, సత్యనారాయణ, డాక్టర్ రాజగోపాల్ చారి, బొబ్బాటి కరుణ, డిండిగాల విట్టల్, పబ్బా శివానందం, వేణుగోపాల్‌రావు, మురళి, జిల్లా, డివిజ న్, వివిధ మండలాల సీనియర్ సిటిజన్స్, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య కళాశాల వీడ్కోలు హంగామా

జగిత్యాల టౌన్,(ప్రభాతవార్త) :



జగిత్యాల పట్టణంలోని పద్మ నాయక కళ్యాణ మండపంలో శనివారం శ్రీ చైతన్య జూనియర్ కళాశాల వీడ్కోలు సమావేశం చాలా హుషా రుగా సాగింది. విద్యార్థుల ఆటపాటలతో హోరెత్తించారు. పిల్లల నృత్యాలు చూపరులను ఆకట్టు కున్నాయి. సెకెండ్ ఈయర్ విద్యా ర్థులు కళాశాలతో వారి అనుభవాలు పంచుకున్నారు. మొదటి సంవత్సరం విద్యార్థులకు సూచనలు ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంకు వచ్చిన అతిథులు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో ఉండాలని, మంచిగా చదివి ఉన్నత స్థాయికి రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ముసిపట్ల రాజేందర్, డైరెక్టర్ శ్రీ మల్లేషం గౌడ్, ప్రిన్సిపల్ శ్రీకాంత్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## గౌడన్న లకు టీషర్ట్స్ అందించిన బొద్దుల


ఎలిగేడు,(ప్రభాతవార్త) :



ఎలిగేడు మండలం నర్సాపూర్ గ్రామానికి చెందిన గౌడ కులస్థులు టీ షర్ట్స్ కావాలని కెసిఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జూలపల్లి జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్‌ను కోరగా వెంటనే స్పందించి గౌడన్నలకు కెసిఆర్ సేవాదళం మండల అధ్యక్షుడు బింగి రాజు, ప్రధాన కార్యదర్శి రాయలవేణి శ్రీనివాసల ద్వారా టీ షర్టులను అందించారు. అడిగిన వెంటనే టీ షర్టులు అందించిన జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ కు గౌడ కులస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కెసిఆర్ సేవాదళం జిల్లా అధ్యక్షుడు దండే వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి చాతల్ల కాంతయ్య, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి బొద్దుల సాయినాథ్, జిల్లా నాయకుడు జెట్టి సతీష్‌తో పాటు గౌడ సంఘం నాయకులు శ్రీనివాస్, కాటా రవీందర్, అంజయ్య, వెంకటయ్య, కాట శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డిపై ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

గోదావరిఖని, (ప్రభాతవార్త).



ఈ నెల 26న జరిగిన బిఆర్ఎస్ ప్రెస్‌మీట్‌లో పాడి కౌశిక్ రెడ్డి తెలంగాణ గవర్నర్ సౌందర్యరాజన్‌ను అసభ్యకరంగా మాట్లాడుతూ తీవ్రమైన పదజాలంతో దూషించినందుకు చర్యలు తీసుకోవాలని బిజెపి మహిళా మోర్చ కార్యవర్గ సభ్యురాలు సామారపు లావణ్య అరుణ్ కుమార్ ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్‌లో శనివారం ఫిర్యాదు చేశారు. మహిళల ఆత్మగౌరవం దెబ్బ తీసే విధంగా, మహిళల మనోభావాలను కించపరిచే విధంగా మాట్లాడిన ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డిని బర్త్ రఫ్ చేయాలని డిమాండ్ చేశారు. కౌశిక్ రెడ్డి ముక్కు నేలకు రాసి బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో నాయకులు మాతంగి రేణుక, గాండ్ల స్వరూప, బిజెపి కార్యకర్తలు, నాయకులున్నారు.

## ఘనంగా సూర్య భగవానుడి కళ్యాణం

### పెద్ద ఎత్తున వ్రతంలో పాల్గొన్న మహిళలు

జగిత్యాల,(ప్రభాతవార్త) :



జగిత్యాల జిల్లా కేంద్రంలో రథ సప్తమి పర్వదినం సందర్భంగా శ్రీ సూర్య భగవణుడి కళ్యాణం అంగరంగ వైభవంగా వేద బ్రాహ్మణోత్తములు నిర్వహించారు. శనివారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని చింతకుంట చెరువు సమీపంలోని శ్రీ సూర్య నారాయణ, ధనలక్ష్మి సహిత ధన్వంతరి దేవాలయంలో రథసప్తమి పర్వదినం పురస్కరించుకొని శ్రీ సూర్య భగవానుని కళ్యాణం, గౌరీ సహిత సూర్య వ్రతం, అంగరంగ వైభవంగా జరిగింది. 500 మంది మహిళలు ఈ వ్రతం, కళ్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కళ్యాణం, వ్రతం, అనంతరం నిర్వాహకులు అన్నదానం చేశారు. ఆలయ అర్చకులు చిలుక ముక్కు నాగరాజు, శరత్ బాబు, విష్ణు, నేరెళ్ల శ్రీనాథ్ బృందం కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆకుల రాజన్న, పాశ్తేపు శంకర్, గట్టు రాజేందర్, తవుటు రామచంద్రం, పాశ్తేపు అరుణ, చిటికేశ్వరపు శ్రీదేవి, నార్ల రజని తదితరులు పాల్గొన్నారు.

## పోటీ పరీక్షల స్టడీ మెటీరియల్‌ను ఆవిష్కరించిన జీఎం

యైటింక్లయిన్‌కాలనీ, (ప్రభాతవార్త).



తెలంగాణ రాష్ట్ర పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఇటీవల నిర్వహించిన వివిధ పోలీసు విభాగాలలో సింగరేణి సేవా సమితి ఆర్జీ 2 ఏరియా ఆధ్వర్యంలో శారీర, దారుఢ్య శిక్షణ నిర్వహించి అందులో ఉత్తీర్ణత సాధించి చివరి వ్రాత పరీక్షకు అర్హత సాధించిన అభ్యర్థుల కోసం కొనుగోలు చేసిన స్టడీ మెటిరియల్‌ను శనివారం స్థానిక జీఎం కార్యాలయం ఆవరణలో జీఎం ఎ.మనోహర్ ఆవిష్కరించారు. జ్ఞాన సరస్వతి గ్రంథాలయంలో స్టడీ మెటిరియల్‌ను అందుబాటులో ఉంచినట్లు జీఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్, డిజీఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, అధికారుల సంఘం ప్రతినిధిగా కె.చంద్రమౌళి, డిజీఎం ఐఇ మురళీ క్రిష్ణ , మెడికల్ సూపరింటెండెంట్‌గా డాక్టర్ మహిపాల్, సీనియర్ పర్సనల్ అధికారులు మండల శ్రీనివాస్, వంశీధర్, మెనేజర్ ఐటి సుబ్రహ్మణ్యం, ఎస్ఇ పర్చేజ్ చంద్రం రాజు, సివిల్ ఇఇ ప్రతాపగిరి రాజు, జీఎం ఆఫీస్ ఫిట్ సెక్రటరీ చిప్ప సత్యనారాయణ, జీఎం ఆఫీస్ సిబ్బంది తదితరులున్నారు.

## పురస్కార గ్రహీత శ్రీనివాస్ గౌడ్‌కు కళాశ్రీ సత్కారం

జగిత్యాల,(ప్రభాతవార్త) :



తెలుగు సాహిత్యంలోని వివిధ ప్రక్రియలో ఉత్తమ గ్రంథాలకు ప్రకటించిన పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం సంక్రాంతి సాహితి పురస్కారంకు నవలా ప్రక్రియ యందు జగిత్యాల జిల్లాకు చెందిన కల్లు, గీతా కార్మికుడు నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్ రచించిన దులుదుమ్మ నవలకు పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం పురస్కారం పొందిన సందర్భంగా కళాశ్రీ సాహితి వేత్త తుమ్మనపెల్లి లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సత్కరించి అభినందించారు.

## ఎలిగేడు సింగిల్ విండో వైస్ చైర్మన్ మృతి

ఎలిగేడు,(ప్రభాతవార్త) :



ఎలిగేడు సింగిల్ విండో వైస్ చైర్మన్ చింతిరెడ్డి గణపతిరెడ్డి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ కరీంనగర్ లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. నారాయణపల్లి గ్రామానికి చెందిన గణపతిరెడ్డి మృతి చెందడంతో ఎలిగేడు ఎంపీపీ తానిపర్తి స్రవంతి మోహన్‌రావు, ఎలిగేడు సింగిల్ విండో చైర్మన్ గోపు విజయభాస్కర్‌రెడ్డి, సర్పంచులు మాడ కొండల్‌రెడ్డి, బూర్ల సింధుజ, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు భైరెడ్డి రామిరెడ్డి లతో పాటు నాయకులు, కార్యకర్తలు ఆయన భౌతిక కాయానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

## శ్రీ చైతన్య టెక్నో విద్యార్థుల సస్యభారత్ కార్యక్రమం

జగిత్యాల,(ప్రభాతవార్త) :



జగిత్యాల జిల్లా కృష్ణానగర్‌లో గల శ్రీ చైతన్య టెక్నో స్కూల్ 6వ తరగతి విద్యా ర్థులు సస్య భారత్ కార్యక్రమాన్ని నిర్వ హించారు. విద్యా ర్థులు, ఉపా ధ్యా యులు ,ప్రిన్సిపల్, డీన్, మొదలగు వారు ధరూర్ దగ్గర్లో గల పొలాలకు వెళ్లి రైతులను కలుసుకొని వ్యవసాయ పనులను గురించి, వివిధ రకాల పంటలను గురించి, సేంద్రియ ఎరువులను గురించి, ఏ కాలంలో ఏ పంటలు వేస్తారు అనే ముఖ్యమైన విషయాలను విద్యార్థులు రైతుల దగ్గర నుంచి సేకరించారు. విద్యార్థులు కూడా పొలంలోకి దిగి రైతులతో కలిసి నాట్లు వేశారు. అత్యంత ఆనందోత్స హాలతో పొలాలలో పనులు చేశారు. ఈ సస్య భారత్ కార్యక్రమంలో శ్రీ చైతన్య ప్రిన్సిపల్ టీ సచిన్, వంశీకృష్ణ,సి బ్యాచ్ ఇంచార్జి గంగాధర్, తరగతి ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మెటుపల్లి వార్త

# ఐఐటి గౌహతి నుండి డాక్టరేట్ పొందిన మెట్‌పల్లి వాసి

## -అభినందించిన పలువురు ప్రముఖులు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త రాంపల్లి శ్రీనివాస్-లలిత దంపతుల కుమారుడు రాంపల్లి మనోజ్‌కుమార్ ఐఐటి గౌహతి నుండి డాక్టరేట్ డిగ్రీ పొందాడు. అతని రీసెర్చ్ హై క్వాలిటి జర్నల్స్ లో పబ్లిష్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మనోజ్‌కుమార్ మాట్లాడుతూ పవర్ ఇంజనీరింగ్ విభాగంలో ఆప్టిమల్ రూల్ బేస్డ్ ఎనర్జీ మేనేజ్మెంట్ అండ్ వోల్టేజ్ కంట్రోల్ యూజింగ్ బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ అండ్ స్మార్ట్ పవర్ కన్వర్టర్ అనే ప్రాజెక్టు సబ్మిట్ చేసి డాక్టరేట్ పొందానని డాక్టరేట్ రావడం తనకు చాలా ఆనందంగా ఉందన్నారు. కాగా ప్రస్తుతం మనోజ్‌కుమార్ హైదరాబాద్‌లోని బివిఆర్ ఐటి కాలేజ్ ఫర్ ఉమెన్స్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. రాంపల్లి మనోజ్‌కుమార్‌కు డాక్టరేట్ రావడంతో పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు, వ్యాపారవేత్తలు అభినందనలు తెలియజేశారు.

# నేడు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం


ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :



మండలంలోని వేములకుర్తి గ్రామంలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నేడు ఏర్పాటు చేసినట్లు క్లబ్ అధ్యక్షుడు ఏలేటి చిన్నారెడ్డి ఆదివారం తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ రేకుర్తి కరీంనగర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వేములకుర్తి గ్రామ పంచాయితీ ఆవరణలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించి అవసరం ఉన్న వారికి కంటి పరీక్షలు నిర్వహించి కంటి ఆపరేషన్ అవసరం ఉన్న వారిని రేకుర్తి కంటి ఆసుపత్రిలో ఉచితంగా ఆపరేషన్ చేయించి ఎలాంటి ప్రయాణ ఖర్చులు లేకుండా వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇట్టి అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు అంకతి భరత్‌కుమార్, ఆరె రమేష్, సభ్యులు పాల్గొన్నారు.

# కురుమ సంఘ భవనానికి భూమి పూజ

రామడుగు ప్రభాతవార్త:



మండలంలోని కోరుటపల్లి గ్రామంలో కురుమసంఘ భవనానికి ఆదివారం కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ భూమి పూజ చేశారు. భూమి పూజ కార్యక్రమానికి కోరుటపల్లికి వచ్చిన సందర్భంగా మహిళలు మంగళహారతులతో స్వాగతం పలుకగా ఒగ్గుకళాకారులు చేసిన విన్యాసాలు అందరిని ఆకట్టుకున్నాయి. భూమి పూజ అనంతరం గ్రామంలోని అన్ని కుల సంఘాల నాయకులు బండి సంజయ్‌కుమార్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మన్నెదర్శన్‌రావు, పార్టీ మాజీ మంత్రి సుద్దాల దేవయ్య, బిజెపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మేకల ప్రభాకర్, బొమ్మ శ్రీరామ్, చక్రవర్తి పార్టీ మండల అధ్యక్షులు ఒంటెల కరుణాకర్ రెడ్డి ఎంపిటిసిలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టిజిఎల్‌బికెఎస్-ఐఎఫ్‌టియు రాష్ట్ర IIవ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖనిలోని ఐఎఫ్‌టియు కార్యాలయంలో ఆదివారం తెలంగాణ గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం (ఐఎఫ్‌టియు) 11వ రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐ.క్రిష్ణ మాట్లాడుతూ సింగరేణి గని కార్మికుల సమస్యల పరిష్కారం కోసం, హక్కుల పరిరక్షణ కోసం గత 40 సంవత్సరాలుగా కార్మికులను చైతన్య పరుస్తూ, సంఘటితం చేస్తూ సమరశీల పోరాటాలు నిర్వహించి నేటికి విప్లవ కార్మిక సంఘంగా నిలబడ కలిగిందని, అనేక ఆటు పోట్లు ఎదుర్కొంటూ సంఘ నిర్మాణాన్ని పటిష్టవంతం చేసుకోవడానికి ఫిబ్రవరి 4న టిజిఎల్‌బికెఎస్ రాష్ట్ర 11వ మహాసభలను గోదావరిఖని ప్రెస్క్లబ్‌లో జరుపుకోబోతుందని, దేశంలో కార్మిక వర్గంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా బలమైన కార్మిక ఉద్యమాన్ని నిర్మించుకోవడం కోసం ఈ మహాసభలు తోడ్పడుతాయని, సింగరేణి కార్మికుల సమస్యలపై అనేక నిర్ణయాలు తీసుకొని ఈ మహాసభ ముందుకు పోతుందని, ఈ మహాసభ విజయవంతంకై ఆర్థికంగా కార్మికులు విరాళాలు ఇచ్చి మహాసభలకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఈ.నరేష్, ఎం.కొమురయ్య, ఎండి.యూసుఫ్, ఎస్‌సి.బాబు, పి.మొండన్న, చింతల శేఖర్, ఐ.సాంబయ్య, ఎస్.రాజన్న, సిహెచ్.అబేద్నెగో, బి.రమేష్, ఎస్.మల్లేశం, రాంకీ, శివ కుమార్, శ్రీకాంత్, జనగామ రాజన్న, కాజీపేట ధర్మేందర్, రవితేజ, లక్ష్మణ్ తదితరులున్నారు.

# జాగృతి యువనేత మల్లేష్‌యాదవ్‌కు జీవతి సాఫల్య జాతీయ పురస్కారం

మల్లాపూర్ - ప్రభాతవార్త :

జాగృతి యువనేత యూత్ జిల్లా అధ్యక్షుడు గణవేని మల్లేష్‌యాదవ్



జీవిత సాఫల్య జాతీయ పురస్కారం ఆదివారం అందు కున్నారు. యువ చైతన్య వేల్ఫేర్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్వామి వివేకా నంద, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో నిర్వహించిన జాతీయ పురస్కారాల ప్రధానోత్సవ వేడుకల్లో గిన్నిస్ బుక్ రికార్డ్ అవార్డు గ్రహీత డా.వంగల శాంతి కృష్ణ ఆచార్య, నిర్వహకులు పోలోజ్ రాజ్‌కుమార్‌చేతుల మీదుగా అవార్డులను అందుకున్నారు. కాగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత ఆశీస్సులతో, సహకారంతో పలు సేవకార్యక్రమాలు నిర్వహించి ఇట్టి అవార్డు అందుకున్నట్లు మల్లేష్‌యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా తనకు సహకరించిన జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, జాగృతి నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా పోచమ్మకు చలిబోనాలు

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :

పట్టణంలోని పోచమ్మ ఆలయం వద్దకు వేకువ జామున నుంచే మహిళ భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి చలిబోనాలను భక్తిశ్రద్ధలతో సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. మాఘ మాసంలో వచ్చే అమావాస్య తర్వాత గ్రామ దేవత పోచమ్మ తల్లికి చలిబోనాలు సమర్పించడం ఇక్కడ ఆనవాయితీ. కుటుంబ సభ్యులతో కలిసి ఆలయానికి చేరుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

# ఖమ్మంపల్లి సర్పంచ్‌కు ఘన సన్మానం

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం ఖమ్మంపల్లి సర్పంచ్ సముద్రాల రమేష్‌ను శనివారం ఘనంగా సన్మానించారు. ఖమ్మంపల్లి సర్పంచ్‌గా ఎన్నికై బాధ్యతలు చేపట్టి నేటికి నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా హైదరాబాద్‌లోని మణికొండలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో, పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మరో కార్యక్రమంలో ఆయనను తోటి కుల బాంధవులు, రాజకీయ నాయకులు, బంధువులు పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించి, ఘనంగా సన్మానించారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో కైలాసం చంద్రయ్య సరోజన దంపతులు, రాజిరెడ్డి, సుధాకర్ రెడ్డి, ప్రవీణ్, రాజేష్, రవీందర్, మొండయ్య దంపతులు తదితరులున్నారు.

# కళ్యాణ మండప నిర్మాణానికి బిజెపి నియోజకవర్గ ఇంచార్జి భూమి పూజ

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



మండలంలోని ఆత్మకూర్‌లో మున్నూరు కాపు సంఘ కళ్యాణ మండప నిర్మాణానికి బిజెపి నియోజకవర్గ ఇంచార్జి డాజెఎన్.వెంకట్, మాజీ జడ్పిటిసి జెఎన్.సునీత వెంకట్‌లు భూమిపూజ చేసి నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య, రాష్ట్ర సహ కార్యదర్శి అర్గుల్ రాజేందర్, మున్నూరు కాపు జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్, సర్పంచ్‌లు ఆకుల శ్రీనివాస్, ఆకుల రాజరెడ్డి, ఉపసర్పంచ్ మహేష్, లింగం మల్లాపూర్ మండల నాయకులు మార్గం నరేష్, శంకర్, కోట రమేష్, మెట్‌పల్లి నాయకులు జెట్టి రూపేష్, కొమిరెడ్డి శేషు, మండల నాయకులు కోల రాజేందర్, సంఘ అధ్యక్షుడు మాసం రాములు, సభ్యులు మారిశెట్టి మోహన్, సుర శ్రీను, దిలిప్, పాల్గొన్నారు.

# ఉత్తమ సేవా పథకాలు అందుకున్న ట్రాఫిక్ ఎస్ఐ దత్తు ప్రసాద్ శర్మ, లాండ్ అండ్ ఆర్డర్ ఎఎస్ఐ రవీందర్ రావు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



74వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని విధి నిర్వహణలో భాగంగా ఉత్తమ సేవలకు గాను రామగుండం కమీషనరేట్ పరిధిలోని పెద్దపల్లిలో ట్రాఫిక్ విభాగంలో ఎస్ఐగా పని చేస్తున్న దత్తు ప్రసాద్ శర్మ, పెద్దపల్లి టౌన్‌లో ఎఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న రవీందర్ రావులు రామగుండం డిసిపి అఖిల్ మహాజన్ చేతుల మీదుగా సేవా పథకాలు అందుకున్నారు. దీంతో తోటి సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

# గౌడ సంఘం నాయకుల పరామర్శ

కమాన్‌పూర్, ప్రభాతవార్త.

కాళేశ్వరం మాజీ చైర్మన్ రాజబాబు గౌడ్ తల్లి ఇటీవల మృతి చెందగా, మహా దేవపూర్‌లో అతని నివాసంలో ఆయనను ఆదివారం అఖిల భారత గౌడ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రామచంద్ర గౌడ్, రాష్ట్ర యూత్ అధ్యక్షులు గుడిసెల రమేష్ గౌడ్‌లు పరామర్శించారు. మృతురాలి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. జిల్లా అధ్యక్షుడు భూసరవేణి రమేష్ గౌడ్, జాతీయ బిసి సంక్షేమ సంఘం పొన్నం ప్రసాద్ గౌడ్, కాటారం సింగల్ విండో మాజీ చైర్మన్ బొమ్మ మల్లారెడ్డి, రాకేష్ తదితరులున్నారు.

# ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తిమ్మాపూర్ మండల అధ్యక్షుని ఎన్నిక

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

తిమ్మాపూర్ మండల కేంద్రంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వంతడపుల సంపత్ ఆధ్వర్యంలో సంఘ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి మహేష్, జిల్లా అధ్యక్షులు సాంబారి కొమురయ్య, జిల్లా మహిళా అధ్యక్షురాలు సుంచు లత శ్రీ, నాయకులు సంగుపట్ల మల్లేశం, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి కుంబాల లత హాజరైన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.... తిమ్మాపూర్ మండలంలో అంబేద్కర్ యువజన సంఘం బలోపేతానికి కృషి చేయాలని ప్రతి గ్రామంలో కమిటి వేసి అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని సూచించారు. ఈ



సందర్భంగా తిమ్మాపూర్ నూతన అధ్యక్షుడిగా పారునంది జలపతి, గౌరవ అధ్యక్షులుగా బొర్ర రవీందర్, గౌరవ సలహాదారులుగా దుర్గం రాయమల్లు, ప్రధాన కార్యదర్శిగా దుర్గం అశోక్, ఉపాధ్యక్షులుగా తూర్పాటి అజయ్, తాళ్ళపల్లి నంద కిషోర్, కార్యదర్శులుగా తాటిపల్లి సంపత్ కుమార్, కండే అజయ్, సంయుక్త కార్యదర్శులుగా ఆసంపల్లి అశోక్, కోశాధికారిగా గాజ సాగర్, ప్రచార కార్య దర్శిగా అలువాల సంపత్, కార్యదర్శి సభ్యులుగా డప్పు తిరుపతి, ఎల్కపల్లి లక్ష్మణ్, గోదారి కనకయ్య ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం సంఘం కోసం కృషి చేసిన కోయడ మురళిని జిల్లా సహాయ కార్య దర్శిగా, మానకొండూరు నియోజకవర్గ ఇంచార్జీగా గంగిపల్లి సంపత్‌ను నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కనకం విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి గరిగే ప్రభాకర్, శంకరపట్నం మండల అధ్యక్షులు గొట్టే అర్జున్, ప్రధాన కార్యదర్శి దేవునూరి కుమారస్వామి, కిన్నెర అంజి తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అభ్యర్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**-భీం ఆర్మీ జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్**

కోనరావుపేట,ప్రభాతవార్త



ప్రభుత్వం విడుదల చేసిన పోలీస్ నోటిఫికేషన్లలో చాలా అవకతవకలు జరిగాయని, వీటి పై ప్రభుత్వం వెంటనే స్పందించి పోలీస్ అభ్యర్థులకు న్యాయం చేయాలని భీం ఆర్మీ జిల్లా అధ్యక్షులు దొబ్బల ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గత నోటిఫికేషన్ కన్న ఈ నోటిఫికేషన్ ఈవెంట్స్‌లో కొలతలు ఎక్కువ పెట్టడం వల్ల లక్షలాది మంది పోలీస్ అభ్యర్తులు ఉద్యోగాలకు దూరం కావాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. దేశంలో ఎక్కడలేని విధంగా ఆర్మీకి పెట్టిన నిబంధనలను పోలీస్ సెలక్షన్ పెట్టడం సరికాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం నిబంధనల పై పునరాలోచనలు చేసి పోలీస్ అభ్యర్థులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈసమావేశంలో నరేష్, వినోద్‌చ,శేఖర్, దేవరాజులు ఉన్నారు.

## అధికారుల అండా

**అక్రమంగా మట్టి దందా..**

కోనరావుపేట,ప్రభాతవార్త





కోనరావుపేట మండలం ధర్మారం గ్రామ శివారులో గల పట్టా భూమి నుండి ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ నిర్మాణం క కోసం ఎలాంటి అనుమతులు లేకుండా రెవెన్యూ అధికారుల అండదండలతో అక్రమంగా మట్టిని తరలిస్తున్నారు. ధర్మారం గ్రామ శివారులోని హైదరాబాద్‌కు చెందిన వ్యక్తి ఫంక్షన్ హాల్ నిర్మాణం చేస్తుండగా, దానికి గ్రామానికి చెందిన జేసీబీ సహాయంతో పాటు 18 ట్రాక్టర్లలో మట్టిని తరలిస్తున్నారు. దీంతో అనుమతులు లేకుండా మట్టిని ఎలా తరలిస్తారనే స్థానికులు అధికారులు ఫిర్యాదు చేశారు. దీంతో రెవెన్యూ సిబ్బంది, ఏఎస్సై శ్రీనివాస్‌రెడ్డి మట్టిని తరలిస్తున్న వాహనాలను అడ్డుకున్నారు. దీని పై తహసీల్దార్ నరేందర్‌ను వివరణ కోరగా ధర్మారం గ్రామంలో ఫంక్షన్ హాల్‌కు మట్టిని తరలించడంలో ఎవరూ కూడా పర్మిషన్ తీసుకోలేదని, దీనిపై తహసీల్దార్ జేసీబీ, వాహనాలను స్టేషన్‌కు తరలించాలని పోలీసులకు ఆదేశించినట్లు తెలిపారు. దీనికి సహకరిస్తున్న స్థానిక నాయకులతో పాటు అక్రమంగా మట్టిని తరలిస్తున్న వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## అపూర్వం, సమ్మేళనం

**-- 20 ఏళ్ళకు ఒక్కచోట కలిసిన విద్యార్థులు....**

**-- గత స్మృతుల నెమరేత**

**-- గురువులకు సన్మానం**

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



2002 - 03వ సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు 20 ఏళ్ళ తర్వాత ఒక్కచోట కలిశారు. చిన్న పిల్లల్లా మారి నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. మండలంలోని అలుగునూర్ గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన టీచర్లను సమ్మేళనానికి ఆహ్వానించి వారిని ఘనంగా సన్మానించారు. బడిలో బాల్యాన్ని గుర్తు చేసుకున్న ఎందరో విద్యార్థులు, తమను ఇంత ఎత్తుకు చేర్చిన గురువులకు తాము ఎల్లకాలం రుణపడి ఉంటామని చెప్పారు. తదనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ.... నేటి సమాజంలో మానవతా విలువలు తగ్గుతూ పోతున్నాయని ఆవేదన చెందారు. భవిష్యత్ తరాలకు మంచిని నేర్పే యువతగా మారాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కార్పొరేటర్ సల్ల శారదా రవీందర్, కేడిసిసిబి డైరెక్టర్ సింగిరెడ్డి స్వామిరెడ్డి హాజరై వారి బాల్యస్మృతులను వేదికపై పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రఘుశంకర్ రెడ్డి, రాజిరెడ్డి, మునయ్య, రమాదేవి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## గవర్నర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలి

**- బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మినారాయణ**

చొప్పదండి ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రప్రథమ పౌరురాలు గవర్నర్ తమిళిసై పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డిపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మి నారాయణ డిమాండ్ చేశారు. గవర్నర్‌కు మహిళా లోకానికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని లేకుంటే ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేసి ప్రభుత్వ కార్యకలాపాలు స్తంబింప చేస్తామని అన్నారు. బాద్యత యుతమైన ఎమ్మెల్సీ పదవిలో ఉండి గవర్నర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని అన్నారు. రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉన్న మహిళా గవర్నర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కౌశిక్‌రెడ్డిని భర్తరఫ్ చేయడంతో పాటు చట్ట పరంగా కేసు నమోదు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్ర పోలీస్‌శాఖకు విజ్ఞప్తి చేశారు.




## అగ్నిపత్‌లో ఉద్యోగం సాధించిన రాకేష్‌కు ఘనంగా సన్మానం

మానకొండూర్, ప్రభాతవార్త :



మండలంలోని గంగిపల్లి గ్రామానికి చెందిన బుర్ర రాకేష్ వాలీబాల్ జాతీయ క్రీడాకారుడు, అగ్నిపత్‌లో ఉద్యోగం సాధించినందుకు గ్రామ ఎంపీటీసీ రంగు భాస్కరచారి ఆదివారం ఘనంగా సన్మానం చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ రంగు భాస్కరచారి మాట్లాడుతూ గ్రామానికి చెందిన బుర్ర రాకేష్ జాతీయ స్థాయిలో వాలిబాల్‌లో రాణించి గ్రామానికి మంచిపేరు తీసుకువచ్చాడని అభినందించారు. గ్రామ యువత బుర్ర రాకేష్‌ను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రావుల కొమురెల్లి, బండ రాజిరెడ్డి, మూల హరిగౌడ్, గ్రామ యువకులు పాలొ న్నారు.

## సర్పంచ్ వంశీధర్‌రెడ్డిని పరామర్శించిన బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివిఆర్

మానకొండూర్, ప్రభాతవార్త :

మండలంలోని కొండపల్కల గ్రామ సర్పంచ్, మండల సర్పంచ్‌ల ఫోరం



అధ్యక్షుడు నల్ల వంశీధర్‌రెడ్డి తండ్రి రాంరెడ్డి ఇటీవల మృతిచెందారు. ఆదివారం నల్ల వంశీధర్‌రెడ్డి కుటుంబాన్ని కరీంనగర్ సుడా ఛైర్మన్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, మండల ప్రజాప్రతినిధులు, నాయకులు పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు గోపాల్‌రెడ్డి, దేవ సతీష్‌రెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు తిరుపతి, మన్మథరెడ్డి, బిఆర్ఎస్ మండల నాయకుడు యాదగిరి, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు బొల్లం శ్రీనివాస్, గౌడ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నలగొండ తిరుపతి, దాసర్ రాజ్‌కుమార్, దాసర్ శీను, సంపత్, మల్లారెడ్డి పాల్గొన్నారు.

## జర్నలిస్టులు కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక కంటి వెలుగు క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

జిల్లాలోని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు వారి కుటుంబ సభ్యులతో కలిసి జర్నలిస్టుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కంటి వెలుగు క్యాంప్‌లను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పెద్దపల్లి నియోజక వర్గ జర్నలిస్టులకు, వారి కుటుంబ సభ్యుల కోసం జనవరి 30, 31 వరకు రెండు రోజుల పాటు ప్రత్యేకంగా కంటి వెలుగు క్యాంప్‌ను స్థానిక ఎంపిడిఓ కార్యాలయాల్లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కంటి వెలుగు క్యాంప్‌లో జర్నలిస్టులకు, వారి కుటుంబ సభ్యులందరికీ కంటి పరీక్షలతోపాటు, బిపి, షుగర్ టెస్ట్‌లు చేయనున్నట్లు, ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని జర్నలిస్టులు సద్వినియోగం చేసు కోవాలని కోరారు.

# నేడు సీఎస్ సమక్షంలో సింగరేణి డైరెక్టర్ల ఎంపికకు ఇంటర్వ్యూ

- నూతన డైరెక్టర్లుగా బాధ్యతలు స్వీకరించనున్న ఎన్‌వికె,జివిఆర్‌లు..?






**రామగిరి, జనవరి29, ప్రభాతవార్త:** దేశ దేశాలకు వెలుగులనిస్తున్న అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థగా విరాజిల్లుతున్న సంస్థ సింగరేణి ఈసంస్థలో రేపటితో ఖాళీకానున్న రెండు డైరెక్టర్ల పోస్టులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి నేతత్వంలో సింగరేణి సీఎండీ, కోల్‌ఇండియాలోని బొగ్గు శాఖలోని సెక్రటరీల కమీటీ సమక్షంలో 10మంది సీనియర్ జీయంలకు ఇంటర్వ్యూ నిర్వహించి ఇందుల్లోంచి ఇద్దరు జీయంలను ఎంపిక చేయనున్నారు, అదే విధంగా సంస్థలో సమర్ధవంతంగా విధులు నిర్వహిస్తూ సంస్థ అభివృద్ధిలో క్రమశిక్షణతో పనిచేస్తున్న ఇద్దరు జీయంలు గుర్తించి డైరెక్టర్ ఆపరేషన్‌గా ఏఎల్‌పి జీయం ఏఎన్‌వికె..? అదే విధంగా డైరెక్టర్ పిపిగా మణుగూరు జీయం జీవిఆర్...? ఎంపికకై కొనసాగనున్నారని వీశ్వసనీయ సమాచారం.

# టిజిఎల్‌బికెఎస్-ఐఎఫ్‌టియు రాష్ట్ర 11వ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ



**గోదావరిఖని, ప్రభాతవార్త:** గోదావరిఖనిలోని ఐఎఫ్‌టియు కార్యాలయంలో ఆదివారం తెలంగాణ గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం (ఐఎఫ్‌టియు) 11వ రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐ.క్రిష్ణ మాట్లాడుతూ సింగరేణి గని కార్మికుల సమస్యల పరిష్కారం కోసం, హక్కుల పరిరక్షణ కోసం గత 40 సంవ్సరాలుగా కార్మికులను చైతన్య పరుస్తూ, సంఘటితం చేస్తూ సమరశీల పోరాటాలు నిర్వహించి నేటికి విప్లవ కార్మిక సంఘంగా నిలబడ కలిగిందని, అనేక ఆటు పోట్లు ఎదుర్కొంటూ సంఘ నిర్మాణాన్ని పటిష్టవంతం చేసుకోవడానికి ఫిబ్రవరి 4న టిజిఎల్‌బికెఎస్ రాష్ట్ర 11వ మహాసభలను గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో జరుపుకోబోతుందని, దేశంలో కార్మిక వర్గంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా బలమైన కార్మిక ఉద్యమాన్ని నిర్మించుకోవడం కోసం ఈ మహాసభలు తోడ్పడుతాయని, సింగరేణి కార్మికుల సమస్యలపై అనేక నిర్ణయాలు తీసుకొని ఈ మహాసభ ముందుకు పోతుందని, ఈ మహాసభ విజయవంతంకై ఆర్థికంగా కార్మికులు విరాళాలు ఇచ్చి మహాసభలకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఈ.నరేష్, ఎం.కొమురయ్య, ఎండి.యూసుఫ్, ఎన్‌సి.బాబు, పి.మొండన్న, చింతల శేఖర్, ఐ.సాంబయ్య, ఎస్.రాజన్న, సిహెచ్.అబేద్నేగో, బి.రమేష్, ఎన్.మల్లేశం, రాంకీ, శివ కుమార్, శ్రీకాంత్, జనగామ రాజన్న, కాజిపేట ధర్మేందర్, రవితేజ, లక్ష్మణ్ తదితరులున్నారు.

# ఎమ్మెల్యే రమేశ్‌బాబును కలిసి కృతజ్ఞతలు తెలిపిన మండల బిఆర్ఎస్ నాయకులు



**చందుర్తి, ప్రభాతవార్త :** స్వరాష్ట్రంలో గౌరవ శాసన సభ్యులు డాక్టర్ చెన్నమనేని రమేష్‌బాబు సహకారంతో చందుర్తి మండలం సర్వతోముఖాభివృద్ధివైపు అడుగులు వేస్తోందని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య అన్నారు. ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో దేవునితండా, కొత్తపేట, అనంతపల్లె, లింగంపేట, నర్సింగాపూర్, రామన్నపేట గ్రామాలకు నూతన గ్రామపంచాయతీ భవనాల నిర్మాణానికి ఒక్కొక్కటి 20 లక్షల చొప్పున మొత్తం కోటి 20 లక్షల రూపాయలు మంజూరు అయ్యాయని హర్షం వ్యక్తం చేశారు. శనివారం సాయంత్రం రమేష్‌బాబును కలిసి ఘనంగా సన్మానించారు. పార్టీ మండలశాఖ తరపున ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సెస్ ఎన్నికల్లో శ్రేణులంతా కలిసికట్టుగా పనిచేశారని దీంతో మండల ప్రజాప్రతినిధులపై, పార్టీతో పాటు నాయకత్వంపై మరింత విశ్వాసం కలిగిందని ప్రతిఒక్కరిని అభినందించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజల మన్ననలు పొందేందుకు ప్రతి ఒక్కరూ కృతనిశ్చయంతో పనిచేయాలని, భవిష్యత్తులో సైతం ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తే పార్టీ ప్రతిష్టత రెట్టింపవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బైరగోని లావణ్య రమేష్, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస్, ప్యాక్స్ చైర్మన్ తిప్పని శ్రీనివాస్, ఏఎంసి చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, వైస్ ఎంపీపీ మందాల అబ్రహం, మాజీ సెస్ డైరెక్టర్ దప్పుల అశోక్, ఈర్లపల్లి రాజు, సర్పంచులు గట్టు లక్ష్మినారాయణ, చిలుక అంజిబాబు, లింగంపల్లి సత్తయ్య, లింగంపల్లి కరుణాకర్, దుమ్మ ఆనంద్, మ్యాకల పర్శురాములు, రాపెల్లి గంగాధర్, న్యాత విజయ జార్జి, అంభిరి కల్పన నరేష్, అట్టెపల్లి భూమయ్య, పిట్టల లాస్య ప్రసాద్, ఎంపిటిసిలు పెగ్గర్ల రమేశ్‌రావు, దారం కావ్యశ్రీ బాల్‌రెడినడ, మాదాసు కవిత ప్రసాద్, కోఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్, ఉపసర్పంచ్ అడ్డగట్ల నందం, పోతరాజు నగేష్, తిరుజాని, మారుపాక మధు, అనంతుల మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమం కోసం కృషి

- రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్

**ధర్మపురి,ప్రభాతవార్త :** రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం కృషిచేస్తుందని రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.



ధర్మపురి మండలం రాజారాం గ్రామంలో రూ.49 లక్షల వ్యయంతో మరమ్మతులు చేసిన ఎత్తిపోతల పథకాన్ని మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదివారం పున:ప్రారంభించారు. కొన్ని నెలల క్రితం తీవ్ర వర్షాల వల్ల ఏర్పడిన గోదావరి వరదలతో ఎత్తిపోతల పథకం పాడైపోయింది. కాగా ప్రభుత్వం ద్వారా రూ.49 లక్షలు మంజూరు కాగా మరమ్మతులు చేశారు. పనులు పూర్తికావడంతో దానిని మంత్రి పున:ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక వ్యవసాయ సాగుభూమి అధికంగా పెరిగిందని, రైతులు సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. అనంతరం దమ్మన్నపేట గ్రామానికి చెందిన బిజెపి నాయకుడు నేరెళ్ల రాములు కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతుండగా మంత్రి ఆయనను పరామర్శించి రూ.10 వేలు ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ అయ్యోరి రాజేష్, వైస్ చైర్మన్ అక్కనపల్లి సునీల్, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు సొల్లు భీమయ్య, టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పోచమ్మ బోనాల పండుగ



**చందుర్తి, ప్రభాతవార్త :** చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో శ్రీరేణుక ఎల్లమ్మ సిద్దోగం కార్యక్రమంలో భాగంగా ఆదివారం పోచమ్మ బోనాల పండుగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి జరిగే సిద్దోగం కార్యక్రమంలో భాగంగా అమ్మవారిని గడపావనంతో డప్పు చప్పుళ్లతో ఊరేగించి పోచమ్మ తల్లికి ఇంటికొక బోనాన్ని సమర్పించారు. సిద్దోగం కార్యక్రమంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఉదయం గ్రామ పోచమ్మ తల్లికి, రాత్రి తలల్ల పోచమ్మ తల్లికి గౌడ సంఘం మహిళలు బోనాలు సమర్పించారు. అలాగే ఎస్సీ సామాజిక సంఘం వారు ఇంటికొక బోనాన్ని పోచమ్మతల్లికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు కొండ లక్ష్మణ్‌గౌడ్, కాసారపు గంగాధర్‌గౌడ్, బుర్ర వెంకట్‌గౌడ్, రవీందర్‌గౌడ్, రామస్వామిగౌడ్, శంకర్‌గౌడ్, పల్లి మల్లేశం, తాళ్లపల్లి కాశీనాథం, కొండ సత్తయ్య, కాసారపు రాములు, గౌతమ్, శ్రావణ్, పల్లి రాజు, ప్రశాంత్, పల్లి రాములు, బొడిగె కాశీనాథం, వికృతి ఎల్లయ్య, కొండ రాములు, కాసారపు లక్ష్మీరాజం, బుర్ర శ్రీనివాస్‌గౌడ్ పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు. అనంతరం పోచమ్మ తల్లికి సాంప్రదాయ మొక్కులు చెల్లించి పూజలు నిర్వహించారు.

# ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు ఓసీల కార్పొరేషన్లు తక్షణం ఏర్పాటు చేయాలి

- ఓసీ సామాజిక సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు
- హుజురాబాద్‌కు 31న వస్తున్న మంత్రి కేటీఆర్‌కు ఓసీ సంఘాల జేఏసీ బహిరంగ లేఖ



**మానకొండూర్, ప్రభాతవార్త :** బీఆర్ఎస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలు, హుజురాబాద్ ఉప ఎన్నికల సమయంలో చేసిన వాగ్ధానాలకు అనుగుణంగా రెడ్డి, వైశ్య కులాల్లోని పేదల సంక్షేమం కోసం ఇతర ఓసీ సామాజిక వర్గాల పేదల అభ్యున్నతి కొరకు ప్రత్యేక కార్పొరేషన్లను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ఓసీ సామాజిక సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు రైతు నాయకుడు పోలాడి రామారావు డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీల మేరకు రెడ్డి వైశ్య కార్పొషన్ల ఏర్పాటుతో పాటు ఓసీ సామాజిక వర్గీయుల పేదల సంక్షేమానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 31న కరీంనగర్ జిల్లా, హుజురాబాద్ నియోజకవర్గ పర్యటనకు వస్తున్న బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర పురపాలక, ఐటీ మంత్రి కేటీఆర్‌కు ఓసీ సంఘాల జేఏసీ తరపున రాసీన బహిరంగ లేఖ ప్రతులను ఓసీ సామాజిక సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు రైతు సంఘాల నాయకుడు పోలాడి రామారావు ఆదివారం మండల కేంద్రంలో పాత్రికేయులకు అందజేసి ఆయన మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీ ఎన్నకల ప్రణాళిక, ఇటీవల హుజురాబాద్ ఉప ఎన్నికల సందర్భంలోను రాష్ట్రంలోని రెడ్డి, వైశ్య కులాలతో పాటు ఇతర సామాజిక వర్గాల పేదల అభ్యున్నతి కోసం కోసం ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీలను బీఆర్ఎస్ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు నేటివరకు నెరవేర్చలేదన్నారు. ఓసీల్లోని ఈడబ్ల్యూఎస్ విద్యార్థులకు విదేశాల్లో విద్యనభ్యసించేందుకు వీలుగా 25లక్షల రూపాయలను ఆర్థిక సాయం అందించాలని, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులకు ప్రతి జిల్లా కేంద్రంలో గురుకుల కళాశాల ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో గురుకుల పాఠశాలను ఏర్పాటు చేయాలని, ప్రభుత్వం ప్రకటించిన ఉద్యోగాల భర్తీ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని, ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను అన్ని విభాగాల్లో అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్యాహక్కుచట్టానికి వ్యతిరేకంగా లోపభూయిష్టంగా ఉన్న ఉపాధ్యాయ ఉద్యోగ అర్హత టెట్ పరీక్షా విధానాన్ని ప్రక్షాళన చేసి అర్హులైన అభ్యర్థులకు న్యాయం చేయాలని, కేంద్రం నిర్వహిస్తున్న సెంట్రల్ టెట్ పరీక్షను మాతృభాషలో నిర్వహించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలన్నారు. రైతులకు కల్పిస్తున్న 5లక్షల రూపాయల రైతు భీమా వయో పరిమితిని 59సంవత్సరాల నుండి 69సంవత్సరాలకు పెంచాలని, రాష్ట్రంలోని రైతాంగాన్ని ఆదుకునేందుకు వీలుగా 50సంవత్సరాలు నిండిన అన్నివార్గల రైతులకు నెలకు 5వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని, సన్న, చిన్నకారు రైతులు వ్యవసాయాన్ని ఉపాధిహామీతో అనుసంధానించాలని కోరారు. పంటల ఫసల్ భీమా పథకాన్ని గ్రామాన్ని యూనిట్‌గా పరిగణించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఓసీ సంఘాల ఐకాస ఆధ్వర్యంలో పులువురు రాష్ట్ర మంత్రులకు అనేక మార్లు విన్నవించినా ఫలితంలేదని ఇప్పటికైనా ఇచ్చిన హామీలను పాలకులు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చేవరకు ప్రభుత్వంపై పోరాటం కొనసాగుతుందని ఓసీ సామాజిక సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు స్పష్టం చేశారు. ఓసీ ఐకాస జాతీయ సలహాదారు పెండ్యాల కేశవరెడ్డి, రెడ్డి జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపు జయపాల్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెన్నమనేని పురుషోత్తమరావు, చందుపట్ల నర్సింహారెడ్డి, తాటిపల్లి రాజన్న, రాష్ట్ర రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు గూడూరి స్వామిరెడ్డి పాల్గొన్నారు.

# శ్రీ మల్లిఖార్జున స్వామి శివరాత్రి బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరించిన ఎంపిపి, చైర్మన్

- జనవరి 31న బహిరంగ వేలం పాటలు - చైర్మన్ మేకల మల్లేశం యాదవ్



**ఓదెల, ప్రభాత వార్త:** ఓదెల మండలంలో పెద్దపల్లి జిల్లాలోనే అతిపెద్ద ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఓదెల శ్రీ మల్లిఖార్జున స్వామి దేవాలయంలో శివరాత్రి బ్రహ్మోత్సవాల పోస్టర్‌ను ఎంపిపి కునారపు రేణుకాదేవి, ఆలయ కమిటి చైర్మన్ మేకల మల్లేశం యాదవ్, ఈవో సదయ్య, నాయకులు, ధర్మకర్తలు బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం విలేకరుల సమావేశంలో చైర్మన్ మేకల మల్లేశం యాదవ్ మాట్లాడుతూ.... 9 రకాల లైసెన్స్ హక్కు టెండర్ కం బహిరంగ వేలంలు టెంకాయలు, కిరాణం పూజ సామాగ్రి, ప్యాలాలు, పుట్నాలు, వంట చెరకు, వాహనాల పార్కింగ్, కూల్ డ్రింక్స్, పూల దండలు, టెంకాయ ముక్కలు ప్రోగు చేసుకును హక్కు, తల్లి ఆరాధన వేలంలు 31.01.23 మంగళవారం దేవాలయంలో నిర్వహించబడుతుంది. కావున ఆసక్తి ఉన్నవారు ఉదయం 11 గంటలకు వరకు రాగలరని అన్నారు. అలాగే ఫిబ్రవరి 9వ తేదిన దేవాలయంలో వీరభద్ర స్వామి దేవాలయం బంగారు పోచమ్మ, మదనం పోచమ్మ, కోనేరులను ప్రారంభించే కార్యక్రమాలకు తెలంగాణలోని వివిధ జిల్లాల నుండి మండలాల ప్రాంతాల నుండి ప్రజలు అధికంగా పాల్గొని ఈ పుణ్య కార్యాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కునారపు రేణుకాదేవి, ఆలయ ఈవో సదయ్య, పార్టీ మండల అధ్యక్షులు ఐరెడ్డి వెంకట్ రెడ్డి, ఆకుల మహేందర్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఆళ్ళ రాజిరెడ్డి, ధర్మకర్తలు ఆరెల్లి మొండయ్య, యూత్ మండల అధ్యక్షులు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్, కనికిరెడ్డి సతీష్, కర్రె కుమారస్వామి, చింతం వెంకటస్వామి, బత్తుల రమేష్, మూడెత్తుల శ్రీనివాస్, ఆలయ పూజారి వీరభద్రయ్య, జూనియర్ అసిస్టెంట్ ముద్దసాని కుమారస్వామి, ఉప సర్పంచ్ కీర్తన కుమార్, నాయకులు రమేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ టీచర్స్, మిని హెల్పర్స్ ఏఐటియుసి ధర్నాను జయప్రదం చేయండి



**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :** మెట్‌పల్లి పట్టణంలోని కీర్తి ఫంక్షన్ హాల్‌లో అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్స్, ఆయాలు సమావేశమై సమ గ్ర శిశు అభివృద్ధి సేవల పథకం(ఐసిడిఎస్) పథకం జాతీయ స్థాయిలో గురి_ంపు పొందడంలో అంగన్‌వాడీల పాత్ర కీలకమైనదని అందువలన ఐసిడిఎస్‌ను శాశ్వత సేవగా మార్చి మా యొక్క డిమాండ్లను పరిష్కరించి అంగన్‌వాడీ టీచర్లను, ఆయాలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 6న హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నా చౌక్‌లో ఉదయం 10గం.లకు చేపట్టనున్న ధర్నాకు అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు వేలాది మందిగా తరలివచ్చి విజయవంతం చేయాలని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షురాలు ఎం.సాయిశ్వరి పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ టీచర్స్‌లను, మిని టీచర్స్‌ను, హెల్పర్స్‌ను ప్రభుత్వ ఉద్యోగులగా గుర్తించాలని, కనీస వేతనం రూ.26వేలకు పెంచాలని, ప్రావిడెంట్ ఫండ్ చట్టాన్ని అమలు చేయాలని, ఐసిడిఎస్‌లో ఖాళీ పోస్టులను అర్హులైన అంగన్‌వాడీ టీచర్లచే భర్తీ చేయాలని, ప్రతి సంవత్సరం సూపర్‌వైజర్ పరీక్షలు నిర్వహించాలని, అంగన్‌వాడీ టీచర్స్‌కు, హెల్పర్స్‌కు టిఎ, డిఎ బకాయిలు చెల్లించాలని, ప్రతి నెల సెంటర్ అద్దెలు వేతనాలతో పాటు చెల్లించాలని, ఆరోగ్య లక్ష్మి బిల్లులు, గ్యాస్‌బిల్లులు ప్రతినెల చెల్లించాలని ప్రభుత్వమే గ్యాస్ అంగన్‌వాడీ కేంద్రానికి సరఫరా చేయాలని, రిటర్మెంట్ బెనిఫెట్ టీచర్‌కు రూ.10క్షలు, ఆయాకు రూ.5లక్షలకు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే అంతరాయం కలగకుండా పోషకాహారం అందించాలని, అంగన్‌వాడీలకు వితంతు, వృద్ధప్య పెన్షన్, కళ్యాణలక్ష్మి వర్తింపజేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు ఎండి ఉస్మాన్, అంగన్‌వాడీ టీచర్స్ సంధ్మ, లక్ష్మి, సుమ, పద్మ, సునీత, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి జాతీయ పురస్కారం అందుకున్న ఒగ్గు డోలు కళాకారులు ఎగ్గెటి శ్రీనివాస్, శ్రీధర్





**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:** జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన ఒగ్గుడోలు కళాకారులు ఎగ్గెటి శ్రీనివాస్, ఎగ్గెటి శ్రీధర్, టేకుర్తి గ్రామానికి చెందిన ముద్రబోయిన రాములు కన్నతల్లి ఫౌండేషన్ వ్యవస్థాపకులు కొండమీది రాజన్ బాబు చేతుల మీదుగా ఆదివారం వరంగల్‌లో జరిగిన కార్యక్రమంలో సీల్డ్, ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. అవార్డు గ్రహీతలను కన్నతల్లి ఫౌండేషన్ నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అవార్డు అందుకున్న ఎగ్గెటి శ్రీనివాస్, శ్రీధర్ మాట్లాడుతూ.... గ్రామీణ కళాకారులను గుర్తించి ప్రోత్సహించిన కన్నతల్లి ఫౌండేషన్ నిర్వాహకులు ఈ సందర్భంగా గ్రామీణ కళాకారులు కృతజ్ఞతలు తెలిపారు. మడిపల్లి గ్రామానికి చెందిన ఎగ్గెటి శ్రీనివాస్, ఎగ్గెటి శ్రీధర్‌లు సంక్రాంతి జాతీయ పురస్కారానికి ఎంపిక కావడం పట్ల గ్రామస్థులు, బంధుమిత్రులు ఆనందం వ్యక్తం చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, కన్నతల్లి ఫౌండేషన్ అధ్యక్షులు కొండమీది రాజన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధి పనులకు రూ.2.60 కోట్లు

**పెగడపల్లి- ప్రభాతవార్త :** నియోజకవర్గ అభివృద్ధి పనుల కోసం ఎస్‌డిపి నిధుల నుండి రూ. 2.60 కోట్లు మంజూరైనట్లు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ తెలిపారు. నియోజకవర్గంలో 217 గ్రామ పంచాయతీలో సిమెంట్ రోడ్ల నిర్మాణాలకు, అభివృద్ధి పనులకు నిధులు మంజూరైనట్లు తెలిపారు.

# జాతీయ హరిత ట్రిబునల్ ఉత్తర్వులను వెంటనే అమలు చేయాలి

- టిపిసిసి రాష్ట్ర కోఆర్డినేటర్ శశిభూషణ్‌కాచే



**మంథని - ప్రభాతవార్త:** మానేరు నదిలో ఇసుక క్వారీల నిర్వాహణపైన జాతీయ హరిత ట్రిబునల్ ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కాంగ్రెస్‌పార్టీ కిసాన్‌సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ శశిభూషణ్‌కాచే డిమాండ్ చేశారు. ఆదివారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పెద్దపల్లి జిల్లాలోని మానేరు నది పరివాహిక ప్రాంతాల్లో చట్టవ్యతిరేకంగా నిబంధనలకు విరుద్ధంగా ఇసుక క్వారీలు కొనసాగుతున్నాయని ఆయన ఆరోపించారు. దీనిపైన కాంగ్రెస్ పార్టీ మొదటి నుండి పోరాటం చేస్తుందని దీనిలో భాగంగానే పెద్దపలి ్లకి చెందిన సురేశ్‌రెడ్డి జాతీయ హరిత ట్రిబునల్ చెనై ్న బెంచ్‌కు వేసిన వాజ్యంపైన మధ్యంతర ఉత్తర్వులు జారీఅయ్యాయని ఆయన తెలిపారు. మానేరుపరివాహన ప్రాంతంలో ఏలాంటి పర్యావరణ అనుమతలు లేకుండానే ఇసుక తవ్వకాలు చేస్తున్నారని ఇదిపూర్తిగా ప్రభుత్వ కనుసన్నల్లో జరుగుతుందని ఆయన ఆరోపించారు. హరిత ట్రిబునల్‌కు ప్రభుత్వం అనుమతులు చూపించలేదని పర్యవరణ అనుమతులు వచ్చే వరకు ఇసుక తవ్వకాలను నిలిపివేస్తున్నామని స్టాక్ పాయింట్లలోని ఇసుకను ప్రభుత్వ అవసరాలకు ఉపయోగిస్తామని టిఎస్‌డిసిఎల్ ప్రకటన ఇచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో ఎంత నిర్మాణ పనులు జరుగుతున్నాయి ఆ పనులకు ఎన్నిక్యూబిక్ మీటర్ల ఇసుక అవసరం ఉందో వెంటనే శ్వేత పత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మానేరు నదిలో జరుగుతున్న అక్రమ ఇసుక తవ్వకాలను వెంటనే నిలిపివేయాలని ఈ విషయంపైన కాంగ్రెస్ పార్టీ పక్షాన పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో మండల కాం గ్రెస్‌పార్టీ అద్యక్షుడు సెగ్గెం రాజేశ్, నాయకులు ఓడ్నాల శ్రీనివాస్, మద్దెల రాజయ్య, మంథని సురేశ్, రాంరాజశేఖర్, మంథని సురేశ్, బూడిద శంకర్ పాల్గొన్నారు.

# బహుజన రాజ్యాధికార యాత్రను విజయవంతం చేయాలి

**పెగడపల్లి- ప్రభాతవార్త :** బహుజన రాజ్యాధికార యాత్రను పెగడపల్లి మండలంలో విజయవంతం చేయాలని బిఎస్పీ మండల అధ్యక్షులు నక్క గంగాధర్ పిలుపునిచ్చారు. మండంలోని బతికపల్లి గ్రామంలో ఆధివారం గ్రామ మహిళకమిటిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు నక్క గంగాధర్, మండల మహిళ విభాగం అధ్యక్షురాలు ముంజ లీల మాట్లాడుతూ ధర్మపురి నియోజకవర్గంలో ఫిబ్రవరి 5వ తేది నుండి ప్రారంభమయ్యే బహుజన రాజ్యాధికార యాత్రను విజయవంతం చేయాలని కోరారు. యాత్రలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. నియోజకవర్గంలో ప్రతి మండలంలో 10 గ్రామాలలో ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పాద యాత్ర చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు దీకొండ అజేయ్ కుమార్, జిల్లా నాయకులు కొత్తూరి శంకర్, నాయకులు షేక్ రజాక్ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కొడుకు రిసెప్షన్‌కు హాజరైన ఎమ్మెల్సీ,ఎమ్మెల్యే



**ఎలిగేడు,ప్రభాతవార్త :** పెద్దపల్లి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మండిగ రేణిక రాజనరసయ్య కుమారుడు మండిగ ప్రవీణ్ కుమార్ రీచాల వివాహ రిసెప్షన్ కు ఆదివారం మయూర ఫంక్షన్ హాల్ లో ఎమ్మెల్సీ తానిపర్తి భాను ప్రసాద్‌రావు,పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించాడు. ఎలిగేడు ఎంపీపీ స్రవంతి మోహన్‌రావు, ఎలిగేడు సింగిల్ విండో చైర్మన్ గోపి విజయభాస్కర్‌రెడ్డి,సర్పంచులు బూర్ల సింధుజ, మాడ కొండారెడ్డి,ఐలయ్యయాదవ్, విజయేందర్ రెడ్డి, కె.వెంకటేశ్వరరావు, గొల్లేకావేరి భూమేష్, ఎల్వవ్వ, కేడీసీసీ మాజీ డైరెక్టర్ కొక్కిరాల మహేశ్వరరావు, చక్రధర్‌రావు, కొమురయ్య, ఎండి ఖలీల్,ప్రసాద్‌రావు, సుధాకర్‌రావు, మాజీ జెడ్పీటీసీ పర్శారాములు గౌడ్, లక్ష్మణ్‌లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# నూతన కమిటీ హాల్ భవన నిర్మాణానికి భూమిపూజ

**సిరిసిల్ల, ప్రభాతవార్త :**

శనివారం రోజు 13వ వార్డులో కమిటీ హాల్ నూతన భవన నిర్మాణానికి భూమిపూజ చేసినట్లు 13వ వార్డు కౌన్సిలర్, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ నేరెళ్ల జాగీరు శైలు శ్రీకాంత్‌గౌడ్‌లు తెలిపారు. మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ చక్రపాణి, వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, కౌన్సిలర్లు అన్నారం శ్రీనివాస్, ఆకుల చిన్న, దూస వినయ్‌లు ముఖ్య అతిథిగా హాజరయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ దార్ల సందీప్, సీనియర్ పార్టీ నాయకులు అడ్డగట్ల మురళి, మున్సిపల్ ఏఈ వెంకటేష్, వరుణ్, కాంట్రాక్టర్ ఆకుల మల్లేశం, వర్క్ ఇన్స్‌పెక్టర్ రంగరాజు, వార్డు యువజన నాయకులు ఎండీ ఆజ్మత్, రాగుల నరేష్, భారత్ బోర్వెల్ రామ్‌రెడ్డి, ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయ్ వెంకటేశ్వరరావు,



మహిళా సంఘం సరళ వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# పరీక్ష పే చర్చా కార్యక్రమ నిర్వహణ



**ముస్తాబాద్, ప్రభాతవార్త :**

మండలంలోని బందనకల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పరీక్ష పే చర్చ కార్యక్రమాన్ని బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు కస్తూరి కార్తీక్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. విజేతలకు ప్రశంసా పత్రాలు అందజేశారు. అలాగే మండల కేంద్రంలో మల్లారం సంతోష్‌రెడ్డి, చీకోడు గ్రామంలో ఊరడి రాజు ఈ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రశంసా పత్రాలు అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బందనకల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవి, ఆయా గ్రామాల్లో ఆ పాఠశాలల ఉపాధ్యాయులు, బిజెపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపిలో చేరిన 50 మంది యువకులు

**వేములవాడ, ప్రభాతవార్త :**

వేములవాడ రూరల్ మండలం వట్టెలం, అచ్చన్నపల్లి గ్రామాల నుండి కురుమ సంఘం అధ్యక్షులు ఎగుర్ల అనిల్, దానె తిరుపతి ఆధ్వర్యంలో 50 మంది గ్రామస్తులు, యువకులు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ సమక్షంలో బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా బండి సంజయ్ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జక్కుల తిరుపతి, దళితమోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, జిల్లా ఉపాధ్యక్షులు బండ మల్లేశం, అధికార ప్రతినిధి గోపు బాలరాజు, మండల ప్రధాన కార్యదర్శి చెట్టిపల్లి రవికిషోర్, నందగిరి రాహుల్‌గౌడ్, గుడిసె



రమేష్, బారాజు కిషన్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, మల్యాల రాజుగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# మేజర్ గ్రామపంచాయతీ ఈఓపై ఆరోపణలు చేసిన వార్డు సభ్యులు

**- అలాంటిదేమీ లేదు అంతా ఆన్లైన్‌లోనే జరుగుతుందన్న ఈఓ**

**- నా దృష్టికి రాలేదన్న సర్పంచ్**

**ముస్తాబాద్, ప్రభాతవార్త :**

మండలంలోని మేజర్ గ్రామపంచాయతీలో సర్పంచ్ గాండ్ల సుమతి ఆధ్వర్యంలో జరిగిన సాధారణ సర్వసభ్య సమావేశంలో నూతన నిర్మాణాల పర్మిషన్ల విషయంలో అర్జీదారుల వద్ద ఈఓ డబ్బులు డిమాండ్ చేస్తున్నారని డబ్బులు ఇవ్వకపోతే ఏదో ఓ మెలిక పెట్టి గ్రామపంచాయతీ పర్మిషన్ ఇవ్వకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని అతని చర్యల వల్ల ప్రజల్లో పాలకవర్గానికి చెడ్డపేరు వస్తుందని వార్డు మెంబర్లు పల్లె సత్యం, సతీష్ ఈఓపై ఆరోపణలు చేశారు. ఈ మధ్య కాలంలోనే ఓ నిర్మాణానికి పర్మిషన్ ఇవ్వడానికి డబ్బులు తీసుకున్నది వాస్తవం కాదా అని ఈఓను వార్డు మెంబర్ పల్లె సత్యం సమావేశంలో నిలదీశారు. ఉపసర్పంచ్ వేముల రవీందర్‌గౌడ్ మాట్లాడుతూ ప్రజాప్రతినిధులుగా మా బాధ్యతతో పట్టణంలో నూతన అక్రమ కట్టడాలను మీ దృష్టికి తీసుకువస్తే ఈఓగా మీ విధుల్లో భాగంగా ఆ నిర్మాణాన్ని పరిశీలించి నిబంధనల ప్రకారం తగు చర్యలు తీసుకోవాలి కానీ ఆ అక్రమ కట్టడ నిర్మాణదారుడికి పలానా ప్రజాప్రతినిధి చెప్తేనే మేము చర్యలు తీసుకోవడానికి వచ్చామని మీరు చెప్పడానికి గల కారణమేంటని ప్రశ్నించారు.

**పర్మిషన్ ప్రాసెస్ ఆన్లైన్లోనే జరుగుతుంది అక్రమాలకు తావు లేదు : ఈవో రాజు**

పై ఆరోపణలపై స్పందించిన ఈఓ ఆర్జీదారులు మీసేవలో ఆన్లైన్లో దరఖాస్తు చేసుకుంటారని నగదు లావాదేవీలు నేరుగా జరిగే అవకాశమే ఉండదని అసత్య ఆరోపణలు చేయవద్దని వార్డు సభ్యులు చేసిన ఆరోపణల్లో నిజం లేదని కక్ష్యపూరితంగా ఎవరో కావాలనే నాపై ఆరోపణలు చేపిస్తున్నారని సభాముఖంగా సభ్యులకు తెలిపారు. పై అన్ని విషయాలపై స్పందించిన సర్పంచ్ ఇలాంటి విషయాలు నా దృష్టికి రాలేదని నూతన కట్టడ నిర్మాణదారులు పేదవారు ఎవరైనా నా వద్దకు వస్తే అవకాశం ఉన్నంత మేరకు తక్కువ చేసి ప్రభుత్వానికి ఆన్లైన్లో చలానా కట్టించవలసిందిగా ఈఓకు సూచిస్తానని మీరు ఆరోపిస్తున్నట్లుగా గ్రామపంచాయతీ పర్మిషన్ల కోసం డబ్బులు డిమాండ్ చేస్తున్నారనే విషయం నా దృష్టికి రాలేదని సమావేశంలో తెలిపారు. కాగా ఉన్నతాధికారులు స్పందించి ఇటి ఆరోపణలపై విచారణ జరుపాల్సిందిగా పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు.

# నిరుపేద ఆడపడుచుల పెళ్లికి ఆసరాగా సీఎం కేసీఆర్




**తంగళపల్లి, ప్రభాతవార్త :**

తంగళపల్లి మండలం జిల్లెల్ల గ్రామంలో కళ్యాణలక్ష్మి చెక్కులను 7మంది లబ్ధిదారులకు జడ్పీటీసీ పూర్మాని మంజుల లింగారెడ్డి, ఎంపీపీ పడిగెల మానస రాజు శనివారం పంపిణీ చేశారు. చెక్కుల మంజూరు పట్ల లబ్ధిదారులు సీఎం కేసీఆర్, మంత్రి కేటిఆర్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాట్ల మధు, ఆర్ఎస్ఎస్ మండల కోఆర్డినేటర్ కొమ్మిటి రాజిరెడ్డి, ఉపసర్పంచ్ నర్రా సతీష్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల ప్రెసిడెంట్ గజబీంకార్ రాజన్న, పిఏసిఎస్ వైస్ చైర్మన్ రమణారెడ్డి, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ సరస్వతి, మైనారిటీ మండల ప్రెసిడెంట్ రషీద్, బిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు వినోద, బిఆర్ఎస్ నాయకులు అబ్బడి అనిల్‌రెడ్డి, బొలుగం శ్రీను, బొలుగం సతీష్, తాళ్లపెల్లి శ్రీను, పూసపెల్లి రామచంద్రం, ఆఫ్రోజ్, కరీంఖాన్, భానుచందర్, తిరుపతి, డి.శ్రీనివాస్, సిహెచ్.వినోద్, ఆర్ఐ మధు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 30వ తేదీన సర్పంచ్ తండాలో పౌరహక్కుల దినోత్సవం

**రుద్రంగి, ప్రభాతవార్త :**

రుద్రంగి మండలం సర్పంచ్ తండాలో ఈ నెల 30వ తేదీన పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించనున్నట్లు తహసీల్దార్ భాస్కర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, కోఆప్షన్ సభ్యులు, మానాల ఎంపీటీసీలు, అన్ని శాఖల అధికారులు పాల్గొనాలని కోరారు.

# ఇసుక డంపుల సీజ్



**వేములవాడ, ప్రభాతవార్త :**

వేములవాడ మండల పరిధిలోని నాగాయ్యపల్లిలో ఇసుక డంప్‌లను సీజ్ చేసినట్లు రూరల్ ఎస్ఐ నాగరాజు తెలిపారు. నమ్మదగిన సమాచారం మేరకు తనిఖీలు చేయగా దాదాపు 10 ట్రిప్పుల ఇసుక డంప్‌లను గుర్తించి సీజ్ చేసినట్లు తెలిపారు.

# మార్కెట్ కమిటీ డైరెక్టర్‌ను పరామర్శించిన ఏనుగు మనోహర్‌రెడ్డి

**వేములవాడ, ప్రభాతవార్త :**



రోడ్డు ప్రమాదంలో గాయపడి కరీంనగర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మార్కెట్ కమిటీ డైరెక్టర్ కమలాకర్‌రెడ్డిని వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి పరామర్శించారు. శనివారం కరీంనగర్ ఆసుపత్రికి వెళ్లి కమలాకర్‌ను పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

# అన్ని రంగాల్లో దూసుకుపోతున్న తెలంగాణ

**- ప్రభుత్వ కార్యక్రమాలకు ఆకర్షితులయ్యే చేరికలు**
**- పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్**



ముత్తారం, ప్రభాతవార్త.

సిఎం కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో దూసుకుపోతుందని పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. ఖమ్మంపల్లి మాజీ సర్పంచ్ జక్కుల సదానందం గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కన్నం సత్యనారాయణ గౌడ్ బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. శనివారం మంథనిలోని జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ రాజగృహలో వారికి బిఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జడ్పి చైర్మన్ మాట్లాడుతూ దేశంలోని మరేతర రాష్ట్రాల్లో లేని విధంగా సిఎం కెసిఆర్ తెలంగాణ రాష్ట్రంలో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నారని, ప్రభుత్వం చేపడుతున్న కార్యక్ర మాలకు ఆకర్షితులయ్యే పార్టీలో భారీగా చేరు తున్నారని అన్నారు. రానున్న రోజుల్లో బిఆర్ఎస్ దేశ రాజకీ యాల్లో రాణించాలని ఆయన ఆకాంక్షిం చారు. కార్యక్ర మంలో మంథని ఎంపిపి కొండా శంకర్, ముత్తారం ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్, జడ్పిటిసి చెలుకల స్వర్ణ లత అశోక్ యాదవ్ రైతు బంధు మాజీ ఎంపిపి, రైతు బంధు మండల అధ్యక్షులు అత్తె చంద్రమౌళి, ఎంపిటిసి అల్లం తిరుపతి, మాజీ ఎంపిటిసి బండారి సుధాకర్, సర్పంచ్‌లు మేడగోని సతీష్ గౌడ్, వేల్పూరి సంపత్ రావు, బిఆర్ఎస్ నాయకులు అల్లం శంకర్, కందుల వెంకటేశం, తన్నీరు రాజేశం, అల్లం దినేష్ తదితరులున్నారు.

## పోస్టాఫీసులో పెరిగిన వడ్డీ రేట్లు

**పోస్ట్‌మాస్టర్ నరేంద్రచారీ**

రామగిరి, జనవరి28, ప్రభాతవార్త



పోస్టాఫీసులో అందించే చిన్నమొత్తాల పొదుపు వడ్డీరేట్లు భారీ స్థాయిలో పేరిగాయని రామగిరి మండలంలోని ప్రజలు, ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని సెంటీనరీకాలనీ పోస్ట్‌మాస్టర్ నరేంద్రచారీ శనివారం కోరారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని సెంటీనరీకాలనీ పోస్టాఫీసు మేనేజర్ నరేంద్ర చారీ ఆద్వర్యంలో పోస్టాల్ ఉద్యోగులు, ఏజెంట్లతో కలిసి కార్యలయంలో సమావేశంను నిర్వహించారు. ఈసమావేశంలో ఉద్యోగులకు నూతన వడ్డీరేట్లపై వివరించారు. అనంతరం ఆయా గ్రామాలోని ప్రజలకు, పోస్టల్ ఖాతాదారులకు పోస్టాఫీసులో చిన్నమొత్తాల పొదుపుపై కల్పిస్తున్న వివిధ వడ్డీరేట్లను అర్థమయ్యేలా అవగహన కల్పించి డిపాజీట్లను చేయించాలన్నారు. రూరల్ పోస్టల్‌లైఫ్ ఇన్స్ రెన్స్ ల్లో కల్పిస్తున్న బోనస్‌లతో పాటు ఇన్స్ రెన్స్ వర్తించడం గురించి వివరించాలన్నారు. 31వరకు ప్రత్యేక కౌంటర్ల ద్వారా ఆయా పోస్టల్ కార్యలయాల్లో కల్పింస్తున్న సేవలను ప్రజలు, ఖాతా దారాలు వినియో గించుకోవాలని సెంటీనరీకాలనీ పోస్ట్‌మాస్టర్ నరేంద్రచారీ కోరారు. వనం రాంచందర్ రావు, ఎస్‌కె జాహురు, శ్రీను, శిరీష, శ్రీనివాస్, అనిల్, రాజ్‌కుమార్, మనోజ్ తదితరులున్నారు.

## బదిలీపై వెళ్ళిన మెడికల్ ఆఫీసర్‌కు ఘన సన్మానం

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండల పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డా: నాగశేఖర్ బదిలీపై వెళ్తున్న సందర్భాన్ని పురస్కరించుకొని శనివారం రోజున పీహెచ్‌సీలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో ఘనంగా సన్మాన కార్యక్రమం ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటీసీ గీకురు రవీందర్ హాజరై శాల్వతో మెడికల్ ఆఫీసర్‌ను సత్కరించి సన్మానించారు. కోవిడ్ సమయంలో విశిష్ట సేవలందించడంలో, కోవిడ్ రాకుండా ముందస్తుగా టీకాలు వేసి ప్రజలను అప్రమత్తం చేసే విషయంలో, కోవిడ్ పేషెంట్లకు తగిన ధైర్యంతో బాటు మందులను ఇవ్వడంలో శ్రద్ధ చూపిన డా: నాగశేఖర్ అందించిన సేవలు చిగురుమామిడి మండల ప్రజలు మరవబోరని కొనియాడారు. అనంతరం పీహెచ్‌సీ సిబ్బంది, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటీసీలు, ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలు మెడికల్ ఆఫీసర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సయ్యద్ ముబీన్ అహ్మద్, ఎంపిడీఓ ఎం నర్స య్య, ఎస్సై దాస సుధాకర్, మెడికల్ ఆఫీసర్ డా: ధర్మనాయక్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవేంకటేశ్వరాలయంలో రథసప్తమి వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని అతిపురాతమైన ఆలయం శ్రీవేంకటేశ్వరాలయంలో రథ సప్తమి వేడుకలను ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం నుండి ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు చేపట్టారు. ఈ వేడుకల్లో పెద్ద సంఖ్యలో స్వామివారిని దర్శించు కొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ మేరకు ఆలయం నుండి స్వామివారిని సూర్యప్రభ వాహనంపై పుర వీధుల గుండా ఊరేగించగా, మహిళలు మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు బీర్నంది నరసింహాచారి, ఈఓ విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ పెడివెల్లి నర్స య్య, సహాయ అర్చకులు శ్రీనివాసచారి, శ్రీనివాస్, ఆండాళ్ గోష్టి బృందం, శ్రీవేంకటేశ్వర భజన మండలి సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిష్య నిపుణులు రామకృష్ణకు డాక్టరేట్

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణానికి చెందిన ప్రముఖ జ్యోతిష్య నిపుణులు జక్కుల శంకరయ్య-జయ కుమారుడు జక్కుల రామకృష్ణ డాక్టరేట్ పొందారు. తమిళనాడులోని హోసు శనివారం ఆసియా వేదిక్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ వారు తమిళనాడు మాజీ ఎమె ల్యే డాక్టర్ కె.మనోకరన్, అడిషనల్ జడ్జీ డాక్టర్ హరిదాస్, నేషనల్ ఆయుర్వేదిక్ డైరెక్టర్ డాక్టర్ గురూజీ డిల్లీ కుమార్‌ల చేతుల మీదుగా డాక్టర్ ప్రధానం చేశారు. రామకృష్ణ డాక్టరేట్ రావడానికి సహకారాన్ని అందించిన డాక్టర్ కొప్పుల విజయ్‌కుమార్, హనుమగౌడ్‌లు కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీఅరుణోదయ డిగ్రీ కళాశాలలో ఇంటర్వ్యూలో నడవండి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

ది టైమ్స్ సహకారంతో శాశ్వత ప్రాతిపదికన ఐసీఐసీఐ బ్యాంక్ గత మార్ చ్, జూన్, సెప్టెంబర్ నెలలో శ్రీఅరుణోదయ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ఇంటర్వ్యూలో 78మంది సెలక్ట్ కాగా వారందరికీ ఆఫర్ లెటర్ ఇచ్చారు. ప్రతి రెండు నెలలకు ఒకసారి అరుణోదయ డిగ్రీ కళాశాలలో ప్రాంగణ నియమాకాలు జరుగుతాయని కళాశాల కరస్పాండెంట్ పోతని ప్రవీణ్ తెలిపారు. ఈ నెల 30 సోమవారం నుండి స్థానిక శ్రీఅరుణోదయ డిగ్రీ కళాశాలో వాక్ ఇన్ ఇంటర్వ్యూ కళాశాల ప్రాంగణంలో నిర్వహించబడుతుందన్నారు. శాశ్వత ప్రాతిపదికన ఐసీఐసీఐ బ్యాంక్‌లలో నెలకు రూ. 20వేల జీతభత్యాలు అందుకునే సువర్ణ అవకాశమని, ఏదైనా డిగ్రీ, బిటెక్‌లో 50మార్కులు కలిగి ఉండి 1997-2003 మధ్య జన్మించి 26 సంవత్సరాలు లోపు వయసు ఉన్నవారు అర్హులన్నారు. నిరుద్యోగ యువతీ, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కళాశాల కరస్పాండెంట్ పోతని ప్రవీణ్, ప్రిన్సిపాల్ పోతని నవీన్ వివరించారు.




## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో దాసరికి ఉర్సు చాదర్ సమర్పణ

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి ఎమ్మెలే క్యాంప్ కార్యాలయంలో ఖాజా గరీబ్ నవాజ్ 811 ఉర్సు సందర్భంగా చాదర్ సమర్పణ తెలంగాణ రాష్ట్ర ముస్లిం సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ మోబిన్ ఆధ్వర్యంలో పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి చేతుల మీదుగా రాజస్థాన్‌లోని ఖాజా గరీబ్ నవాబ్ దర్గాకు పంపారు. ఎమ్మెల్యే పెద్దపల్లి ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయం సాధించాలని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ముస్లిం సంక్షేమ సంఘం నాయకులు అబ్దుల్ మన్నన్, మహ్మద్ కలీం, అశ్వాక్, షాహిద్, నజీం, షఫీక్ అహ్మద్, ముజాహిద్ తదితరులున్నారు.

## లక్ష ఖాతాలు ఓపెన్ చేయడమే లక్ష్యం

**- పోస్టల్ ఎస్పీ వెంకటేశ్వర్లు**

పెద్దపల్లి, ప్రభాతవార్త.

కొత్త వడ్డీ రేట్లతో లక్ష ఖాతాలను తెరవడమే లక్ష్యంగా నిర్వహిస్తున్న స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా సెలవు రోజు ఆదివారం కూడా అన్ని పోస్టాఫీసుల తెరిచే ఉంటాయని కరీంనగర్ డివిజన్ పోస్టల్ సూపరిండెంట్ వై.వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. కొత్త వడ్డీ రేట్లను ప్రజలకు వర్తింపజేయాలనే సంకల్పంతో స్పెషల్ డ్రైవ్ నిర్వహి స్తున్నామని పేర్కొన్నారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని పోస్టాఫీసులు ఆదివారం తెరిచే ఉంటాయని, ఆర్థిక చేయూతనిచ్చే వివిధ పథకాలలో ప్రజలు చేరాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివిధ ఖాతాలను తెరవడం కోసమే ఆదివారం ఫోస్టాఫీసులు ఓపెన్ చేస్తున్నామని, ఇతర కార్యకలాపాలేవి కొనసాగవని, ఈ విషయం గమనించాలని కోరారు.



## మాదాపూర్‌లో జంతు సంరక్షణ పక్షోత్సవాలు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :




పశువైద్య పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చింత సంరక్షణ పక్షోత్స వాల కార్యక్రమం ఈనెల 14 నుండి 31 వరకు నిర్వహించే కార్యక్రమం భాగంగా శుక్రవారం జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం ప్రాథమిక పశువైద్య కేంద్రం మాదాపూర్ ఆధ్వర్యంలో స్థానిక జెడ్పిహెచ్ఎస్ ఆధ్వర్యంలో స్కూల్ పిల్లలచే ఘనంగా ర్యాలీ నిర్వహించారు. స్కూల్ పిల్లలతో జంతువులపై అవగాహన, సంరక్షణ గురించి వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డా. బి. హిమజ, లైవ్ స్టాక్ అసిస్టెంట్ మహమ్మద్ ఆజాం ఖాన్, ఆఫీస్, సబార్డినేట్ రెహానా సుల్తానా, జెడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు, గ్రామ సర్పంచ్ దారిశెట్టి రాజేష్, ఉపాధ్యాయ బృందం, పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు వరం ముఖ్యమంత్రి సహాయనిధి

### -ఎమ్మెల్యే కోనేరు కోనప్ప

కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త :



నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరమని సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. శనివారం కాగజ్‌నగర్ మండలంలోని వంజిరి గ్రామానికి చెందిన ఇగురపు ప్రవీణ్, భట్టుపల్లి గ్రామానికి చెందిన పిప్పిరి వైష్ణవిలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూ రైన చెక్కులను ఎమ్మెల్యే కోనేరు కోనప్ప చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుపేదలకు అండగా ఉంటుం దని కార్పొరేట్ వైద్యం చేయించుకోలేని నిరుపేదలకు సీఎం సహాయనిధి వరంలా మారిందని అన్నారు. ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత అన్ని వర్గాల సంక్షేమానికి సీఎం కేసిఆర్ పెద్ద పీట వేస్తున్నారని, పేదల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో మందికి ఉపయోగకరంగా ఉందన్నారు. వివిధ అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొంది సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం మంజూరు కావడానికి కృషిచేసిన ఎమ్మెల్యే కోనేరు కోనప్పకు లబ్దిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వంజిరి గ్రామ సర్పంచ్ ముంజం రమేష్, భట్టుపల్లి ఉప సర్పంచ్ శ్రీను, సీనియర్ నాయకులు పోచన్న తదితరులు పాల్గొన్నారు.

## 108 వాహనంలో మహిళ ప్రసవం

బెజ్జూర్,ప్రభాతవార్త :



బెజ్జూర్ మండలంలోని డబ్బా గ్రామానికి చెందిన దాగాం సుజాత అనే మహిళ శనివారం పురిటి నొప్పులతో ప్రసవం కోసం 108 వాహనంలో వెళ్తున్న క్రమంలో ఆరెగూడ వద్ద రెండవ కాన్పుగా ఆడబిడ్డకు జన్మనిచ్చింది. మొదటి కాన్పు సాధారణ ప్రసవం అయినట్లు ఏఎంటి వి.శేఖర్, పైలట్ జి.సంతోష్ తెలిపారు. ప్రసవం అనంతరం తల్లి బిడ్డలను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి రలించినట్లు వారు తెలిపారు.

## బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

దహెగాం,ప్రభాతవార్త :



బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అనేక అభివృద్ధి పనులు జరుగుతాయని జడ్పీవైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు అన్నారు. దహెగాం మండల కేంద్రంలోని నూతనంగా నిర్మించబోయే హాస్పిటల్‌కి భూమిపూజ చేశారు. ప్రజా పరిషత్ కార్యాలయంలో మంజూరైన కళ్యాణలక్ష్మి చెక్కులను వివిధ గ్రామాలకు చెందిన లబ్దిదారులకు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు కళ్యాణలక్ష్మి గొప్ప వరం అని ఏ ప్రభుత్వం ఇవ్వని విధంగా మన కేసీఆర్ ప్రభుత్వం పేదింటి వారికి ఇస్తుందని వాటిని జాగ్రత్తగా మంచి పనులకు ఖర్చుచేయాలని అన్నారు. అనంతరం ప్రభుత్వం కళాశాలలో కోనేరు చారిటబుల్‌ట్రస్టు ద్వారా నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులు అందరూ బాగా చదువుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి శ్రీరామరావు, స్థానిక సర్పంచ్ పుష్పాల లక్ష్మి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు కంబగోని సంతోష్‌గౌడ్, తహసీల్దార్ మధుకర్, ఎంపిడిఓ రాజేశ్వర్‌గౌడ్, ఎంపిటిసి రాపర్తి జయ, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## జంతువుల పట్ల జాలి, దయ కలిగి ఉండాలి

మంచిర్యాల, ప్రభాతవార్త:

జాతీయ జంతు సంరక్షణ పక్షోత్సవాలు సందర్భంగా శనివారం జిల్లా పశు వైద్య, పశుసంవర్థక శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు జిల్లా విద్యాశాఖ సమన్వయంతో వ్యాసరచన, ఉపన్యాస, పెయింటింగ్ పోటీలను స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించారు. పోటీల ప్రారంభ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా వెటర్నరీ డాక్టర్ శంకర్ లింగం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మూగజీవులైన వివిధ రకాల జంతువుల పట్ల దయ, కరుణ చూపాలని సకల ప్రాణుల రక్షణ పౌరులందరి బాధ్యత అని విద్యార్థులకు సూచించారు. డి.ఈ.వో కార్యాలయ సిఎంఓ.కే. చౌదరి జిల్లా పర్యావరణ విద్య శిక్షకుడు గుండేటి యోగేశ్వర్ మాట్లాడుతూ మానవాళి మనుగడ అన్ని జంతువులు ప్రాణులపై ఆధారపడి ఉంటుందని జీవవైవిధ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. పోటీల్లో పాల్గొంటున్న విద్యార్థులను డి.ఇ.ఓ.ఎస్ వెంకటేశ్వర్లు సందర్శించి పాల్గొంటున్న విద్యార్థులను అభినందించారు. న్యా నిర్ణేతలుగా శ్రీనివాస్ వర్మ, మహేష్, భాగ్యలక్ష్మీ, సునీత దేవి పాల్గొన్నారు.

## ఖానాపూర్‌లో కదిలిన కాషాయం

### - రాథోడ్‌కు జైకొట్టిన ఖానాపూర్

ఖానాపూర్, ప్రభాతవార్త :



ఖానాపూర్ అసెంబ్లీలో బీజేపీ నేత రమేష్ రాథోడ్ తలపెట్టిన ప్రజాగోస బిజెపి భరోసాయత్రకు ప్రజలుబ్రహ్మరథః పట్టారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి కేసీఆర్ అవినీతి అక్రమాలపై ప్రజల్లో చైతన్యపర్చారు. కేంద్ర ప్రభుత్వం పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకఉలు నాయిని సంతోష్, ఆకుల శ్రీనివాస్,దేశాయ్ రాము,తోకల బుచ్చన్న, దాదే మల్లయ్య, పందిరి మోహన్, నల్ల రవీంధర్‌రెడ్డి, భూమన్న, బెజ్జరావు, రాజేశ్వర్, కిషన్, పరమేశ్వర్‌గౌడ్, అరుగుల నగేష్, సురేంధర్, బాశెట్టి శివ, కౌట సురేంధర్, జీవన్, లక్ష్మణ్, రాజేశ్వర్, సురభి రంజిత్, పోతుగంటి ప్రవీణ్, కిషన్, శేఖర్, ప్రశాంత్, రావు, లింబాద్రి, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి శిబిరానికి విశేష స్పందన

కాగజ్‌నగర్,ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ పట్టణంలోని కీమ్స్ మల్టీస్పెషాలిటి ఆసుపత్రిలో శ్రీ కొత్తపల్లి వెంకట లక్ష్మి-చంద్రయ్య మెమో రియల్ సర్వీసు సొసైటి వ్యవస్థాపకులు, బీజేపి కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహి ంచిన ఉచిత కంటి శిబిరానికి విశేష స్పందన వచ్చినట్లు వారు తెలిపారు. ఉచిత కంటి పరీక్షలకు 38 మంది హాజరు కాగా ఇందులో 25 మందికి శస్త్ర చికిత్సలు అవసరమని కంటి పరీక్షలకు వచ్చిన వృద్ధులను అధైర్యపడవద్దని లయన్స్‌క్లబ్ ఆఫ్ బెల్లంపల్లి వారి సహకారంతో ఉచితంగా ఆపరేషన్‌లు చేపిస్తామని వారు అన్నారు. ఉచిత కంటి పరీక్షను ప్రతీ శనివారం నిర్వహించడం జరుగు తుందని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆప్తమలజిస్ట్ వసి,గోపి పాల్గొన్నారు.

## ఘనంగా బాలేశ్వర ఆలయ జాతర

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :

పట్టంలోని పెద్దవాగు ఒడ్డున గల బాలేశ్వర ఆలయంలో రెండు రోజుల పాటు జరగనున్న జాతర నేపథ్యంలో శనివారం వేడుకలు అంబరాన్ని అంటాయి. పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ మండలాల నుండి భక్తులు పోటెత్తారు. శనివారం సాయంత్రం రథోత్సవం కార్యక్రమంలో భాగంగా రథాన్ని కమిటి సభ్యులు పున ప్రముఖులు పాల్గొని రథోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### పాల్గొన్న ప్రముఖులు.. ప్రత్యేక పూజలు

బాలేశ్వర ఆలయంలో ఎమ్మెల్యే ఆత్రం సక్కు, బీఆర్ఎస్ నాయకులు కోవ సాయినాథ్, మాజీ ఎంపిపి బాలేష్‌గౌడ్‌లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కల్గకుండా చూడాలని నిర్వాహకులకు సూచించారు. ఎమ్మెల్యేను ఆలయ నిర్వహణ కమిటి సభ్యులు సత్కరించారు. అనంతరం ఆలయంలో ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంగ, రాపర్తి కార్తిక్ పాల్గొన్నారు.

కుమ్రంభీం ఆసిఫాబాద్



వార్త

## ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

బెజ్జూర్,ప్రభాతవార్త :




బెజ్జూర్ గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో శనివారం డాక్టర్ నేహ ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ రకాలైన వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఏకాగ్రతతో చదువుకోగలుగుతారని ఆయుర్వేదంలో అన్ని రకాలైన వ్యాధులకు మందులు లభిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు పార్థిరాం, వైద్య సిబ్బంది అశోక్‌గౌడ్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు సద్వినియోగించుకుంటూ ఆదర్శంగా నిలవాలి

జైనూర్,ప్రభాతవార్త :



ప్రభుత్వం మంజూరు చేస్తున్న నిధులను సద్వినియోగించుకుంటు గ్రామ పంచాయతీని అగ్ర స్థానంలో నిలపాలని డీఆర్‌డీఓ సురేందర్, డీడబ్ల్యూఓ సావిత్రిలు అన్నారు. శనివారం జైనూర్ మండలంలోని మార్లోవాయి గ్రామాన్ని వేరు వేరు సందర్భాలంల్లో సందర్శించారు. గ్రామ పంచాయతీ రికార్డులను పరిశీలించారు. గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులను,ప్రభుత్వ పథకాలను వినియోగం వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామ పంచాయతీల పనితీరును పరిశీలించి రాష్ట్ర, జాతీయ స్థాయి ఎంపికకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. త్వరలోనే రాష్ట్ర, జాతీయ స్థాయి బృందాలు గ్రామ పంచాయతీలను సందర్శించి నివేదిక ప్రభుత్వానికి పంపనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంలో సర్పంచ్ కనక ప్రతిభ వెంకటేశ్వర్‌రావు, ఉప సర్పంచ్ సావిత్రి, గ్రామ పెద్ద జుగ్నక దేవురావు, కనక కొద్దు, పంచాయతీ కార్యదర్శి మనోజ్, ఐసీడీఎసన సూపర్‌వైజర్ పింటుబాయి, అంగన్‌వాడీ టీచర్, గ్రామస్థులు ఉన్నారు.

## ఈనెల 30న సర్వసభ్య సమావేశం

కెరమెరి,ప్రభాతవార్త :

ఈనెల 30న సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల ప్రజా పరిషత్ అధికారి సత్యనారాయణ గౌడ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశం ఉదయం 11.30 గంటలకు ప్రారంభం అవుతుందని, సమావేశానికి అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు సకాలంలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## బాసర గోదావరి బ్రిడ్జి వద్ద వ్యక్తి అదృశ్యం

ముధోల్, ప్రభాతవార్త :



బాసర గోదావరి బ్రిడ్జి వద్ద శనివారం నిజామాబాద్ జిల్లాకు చెందిన అర్థం సందీప్ అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనం(స్కూటీ) బ్రిడ్జిపై వదిలి అదృశ్యం అయినట్లు స్థానికులు తెలిపారు. సమాచారం అందుకున్న నవీపేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఏఎస్సై మోహన్‌రెడ్డి, సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించి వివరాలు నమోదు చేసుకున్నారు.

# మిషన్ భగీరథ నీరు ఎక్కడ..!

## -నీటి ట్యాంక్ వరకే పరిమితమైన భగీరథ నీరు
## - ఆగిపోయిన మిషన్ భగీరథ పనులు

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:




ఇంటింటికీ నల్ల ద్వారా మంచినీరు అందించే లక్ష్యంతో ప్రారంభించిన మిషన్ భగీరథ పథకం అనుకున్న లక్ష్యాన్ని నేరవేర్చడంలో విఫలమైందని చెప్పుకోవచ్చు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మిషన్ భగీరథ పథకం కొన్ని సంవత్సరాలు కావస్తున్న గ్రామాలకు ఇప్పటి వరకు నల్లాల ద్వారా మంచినీరు అందడం లేదని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకానికి కొన్ని వేల కోట్లు ఖర్చు చేసిన ఫలితం మాత్రం శూన్యంగా చెప్పుకోవచ్చు. ప్రతి ఇంటింటికీ నల్ల నీరు అన్న ముఖ్యమంత్రి మాటలకే పరిమితమయ్యాయని ప్రజలు ఆవేదన. ప్రతి ఇంటికి నల్ల ద్వారా మంచినీరు అందించిన తర్వాతే ఎన్నికలకు ఓట్లు అగటానికి వస్తుమనన ముఖ్యమంత్రి గత సభలో ప్రస్తావించారు. కానీ ఇప్పటి వరకు మిషన్ భగీరథ పనులు అసంపూర్తిగా ఉండడంతో పాలక ప్రభుత్వం పైన ప్రజలు గుర్రు మంటున్నారు. ఇంద్రవెల్లి మండలంలోని మారుమూల ప్రాంతాలోయితే చాలా దారుణమైన పరిస్థితి నెలకొన్నది. చాలా వరకు మిషన్ భగీరథ పనులు ఆగిపోయి అసంపూర్తిగా ఉన్నాయి. భగీరథ నీరు కొన్ని గ్రామాలలో నీటి ట్యాంకు వరకే పరిమితతమయ్యాయి. సంబంధిత గుత్తేదారు తనకు అనుకూల పద్ధతిలో పైపులైన్లు చేయడంతో అవన్నీ పైకి తేలి లీకేజీ అయి చెడిపోయిన దుస్థితి నెలకొన్నది. మండలంలోని డొంగర్ గవ్ గ్రామంలో గత సంవత్సరం నుంచి స్థానిక ఎమ్మెల్యే రేఖా నాయక్ రెండు సార్లు పర్యటించిన తరుణంలో మిషన్ భగీరథ నీరు గురించి రెండుసార్లు విన్నవించిన ఫలితం లేకపోవడంతో గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు తమ గోడు విన్నవించిన పరిష్కారం కావట్లేదని మారుమూల గిరిజన ప్రాంతాల ప్రజలు కలత చెందుతున్నారు. మండలంలోని చాలా గ్రామాలకు మిషన్ భగీరథ నీరందడం లేదని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సంబంధిత గుత్తాదారుపైన చర్యలు తీసుకోని మిషన్ భగీరథ ద్వారా మంచి నీరు అందించాలని గ్రామస్తులు వేడుకున్నారు.



### చాలా కష్టంగా ఉంది

-జాదవ్ పర్సురాం, భీంజితండా



మా ఊరిలో ఇప్పటి వరకు మిషన్ భగీరథ నీరు ఒక బొట్టు కూడా వస్తాలేదు. ట్యాంక్ వరకే వస్తుంది. నల్లలో వస్తాలేదు. చాలా కష్టంగా ఉంది.

# కలిసుందాం... మండల కేంద్రాన్ని అభివృద్ధి పరుద్దాం..

ఆదిలాబాద్, ప్రభాతవార్త:




నేను న్యాయంగా ఉన్న మీరందరూ సహకరించండి మండల కేంద్రాన్ని అభివృద్ధి బాటలో వేద్దామని ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. తలమడుగు మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవన నిర్మాణానికి రూ. 1కోటి 56లక్షలతో నిధులతో నూతన ఆస్పత్రి భూమి పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై భూమి పూజ చేశారు. అదేవిధంగా స్థానిక గ్రామంలో రూ.10లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సమావేశంలో స్థానిక సర్పంచ్న కరుణా కర్రెడ్డి మాట్లాడుతూ మండల సంక్షేమానికి ఎమ్మెల్యే కృషితో కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు మండల కేంద్రంలో కొనసా గుతున్నాయని మండల అభివృద్ధి చందడానికి ఎమ్మెల్యే కృషి వల్లే ఈ పనులన్నీ జరుగు తున్నాయని, మరికొన్ని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు కూడా ఎమ్మెల్యే సహకారంతో ముందుకు తీసుకెళ్లి దిశగా కొనసాగుతా యన్నారు. జడ్పీటీసీ మాట్లాడుతూ పార్టీలు వేరైనా ప్రజల బాగోగులు ప్రజల కష్టాలు తీర్చడమే ఎమ్మెల్యే బాధ్యత మా బాధ్యత అని అన్నారు. ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు మాట్లాడుతూ ఇంత వరకు ఏదేమైన ఇక నుంచి కలిసికట్టుగా మనందరం కలిసి మెలిసి తలమడుగు మండల కేంద్రం అభివృద్ధిని చేసుకుందామన్నారు. ఈకార్య క్రమంలో సర్పంచ్ కరుణాకర్రెడ్డి, ఎంపీపీ కల్యాణం లక్ష్మీ, ఎంపీటీసీ చంటి జడ్పీటీసీ గణేష్రెడ్డి, జిల్లా వైద్యాధికారి నరేంద్ర రాథోడ్, తహసీల్దార్ ఇమ్రాన్ ఖాన్, ఎంపీడీఓ రామకాంత్, డాక్టర్ హరీశ్, వీడీసీ చైర్మన్ రవి సొసైటీ వైస్ చైర్మన్ పద్మాకర్రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు సంజీవరెడ్డి, వసంత్రెడ్డి, బోథ్ అధికార ప్రతినిధి కిరణ్కుమార్, కన్వీనర్ వెంకటేష్, నాయకులు శ్రీనివాస్రెడ్డి, అబ్దుల్లా సునీతరెడ్డి, జీవన్రెడ్డి, ప్రకాష్, గంగాధర్, వెంకట్రెడ్డి, పొచ్చన్న, గజానంద్, రాంబాయి పల్లవి, రాజశేఖర్, మున్నా, ఆయా గ్రామాల సర్పంచుల, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

జైనథ్, ప్రభాతవార్త:



మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై బిట్ల పెర్సీస్ అన్నారు. ఈసందర్భంగా మండల ప్రజలకు ఎస్సై పలు సూచనలు చేశారు. దొంగతనాలు జరగకుండా తమ గ్రామాల్లో కట్టెలు పట్టుకొని గస్తీ తిరగాలన్నారు. తమ గ్రామాలలో వేరే ప్రాంతం వాళ్ల పనుల కోసం వచ్చి ఉంటే వాళ్ల ఆధార్ కార్డు తీసుకొని పోలీసు స్టేషన్ వెళ్లి సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఎవరైనా కొత్త వ్యక్తు లు అనుమానస్పదంగా తిరిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. గ్రామాల్లో సీసీటీవీ కెమెరాలు లేకుంటే పెట్టించుకోవాలన్నారు.

## రైతును ఆదుకోవాలని కలెక్టర్కు వినతి

తాంసి, ప్రభాతవార్త:

మండలానికి చెందిన పశుపోషకుడు పుట్ట పెంటన్నకు చెందిన 15 మేకలు పంట పొలంలో రసాయన నీళ్లు తాగి మృత్యువాత పాడిన విషయం తెలిసింది. బాధిత రైతును ఆదుకోవాలని కోరుతూ శనివారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ను జడ్పీటీసీ తాటిపల్లి రాజు కలిసి విన్నవించారు. ఈసందర్భంగా వినతి పత్రం అందజేసి మేకల మృతికి గల వివరాలను తెలిపారు. ప్రభుత్వపరంగా బాధి రైతులు ఆదుకోవాలని కోరారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు కృష్ణ ఉన్నారు.

## శబరిమాత ఆలయ వార్షికోత్సవంలో బలరాం జాదవ్

ఆదిలాబాద్, ప్రభాతవార్త:




మండలంలోని సుంకిడి గ్రామంలో గల శబరిమాత ఆలయం 35వ వార్షికోత్సవంలో తెలంగాణ రాష్ట్ర అధ్యాపక సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. బలరాం మాట్లాడుతూ మన ఆదిలాబాద్ జిల్లాలో దాదాపు 50 ఆశ్రమాలు ఉన్నాయని, నిత్యం శబరమ్మకు పూజలు నిర్వహిస్తున్నారన్నారు. సుంకిడి గ్రామంలో శబరమ్మ భక్తులు చాలా మంది ఉన్నారని, గ్రామ ప్రజలంతా భక్తి మార్గంలో నడిచి ఆధ్యాతికతను అలవర్చుకోవాలన్నారు. రామభక్తురాలైన శబరమ్మ తన అమృత వాక్కులతో భక్తులను అలరించేదన్నారు. ఈకార్యక్రమంలో బలరాంతో పాటు మండల అధ్యక్షులు స్వామి, కిరణ్, ప్రభాకర్రెడ్డి, భోజన్న, ధర్మారెడ్డి, అశోక్, శబరిమాత భక్తులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ వార్త

## గిమ్మ గ్రామంలో రథసప్తమి వేడుకలు

జైనథ్, ప్రభాతవార్త:



మంలంలోని గిమ్మ గ్రామంలో సూర్యనారాయణ స్వామి కళ్యాణం వైభవంగా జరిగింది. గ్రామంలో భక్తులు, మహిళలు భారీగా తరలివచ్చారు. స్వామి వారి కళ్యాణాన్ని కనులారా తిలకించారు. ఇక్కడి పురాతనమైన విగ్రహాలు బయటపడడంతో ఆలయ నిర్మాణం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జైనథ్లక్ష్మీనారాయణ శిలాతోరణం కలదని గ్రామస్తులు తెలిపారు. ఈవేడుకల్లో గిమ్మ ఎంపీటీసీ కోల భోజన్న, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేత

### -కాంగ్రెస్ నాయకులు వినోద్నాయక్

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



ఆటలు ఆడడం వల్ల మానసికోల్లాసం కలుగుతుందని రీసెర్చ్ డిపార్టమెంట్ రాష్ట్ర కో ఆర్డినేటర్ వినోద్ నాయక్ అన్నారు. శనివారం దొడంద గ్రామంలో జై సేవాలాల్ జనసేన యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీలలో ముఖ్యఅతిథిగా పాల్గొని గెలుపొందిన ఈగల్ క్రికెట్ క్లబ్ టీమ్లకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం వినోద్నాయక్ మాట్లాడుతూ ఇలాంటి క్రీడా పోటీలు గ్రామస్థాయి ఎంతో ఉత్సాహం నింపుతాయని అన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు దూది రామ్, రాథోడ్ రవీందర్, ఉత్తం రాథోడ్, సాజిన్సింగ్, టోర్నమెంట్ నిర్వాహకులు రామ్కుమార్, వినోద్కుమార్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

నేరడిగొండ, ప్రభాతవార్త:

మండలంలోని కుమారి గ్రామ సమీపంలో శుక్రవారం అర్ధరాత్రి రెండు బైకులు ఢీకొని ఒకరు మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం తన పొలంలో మోటార్ వేయడానికి స్కూటీపై వెళ్తుండగా ఎదురుగా వచ్చిన బైక్ ఢీకొట్టింది. కుప్టీ గ్రామానికి చెందిన ఓర్స రాజేశ్వర్ అక్కడికక్కడే మృత చెందాడు. మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిని వెంటనే 108అంబులెన్స్లో రిమ్స్ ఆస్పత్రికి తరలించారు. అతివేగమే ఈ ప్రమాదానికి కారణమని తెలిపారు. ఈ ప్రమాదానికి గల కారణాలను తెలుసుకొని కేసు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాయన్న తెలిపారు.



# ఏసిడి ఛార్జీల పేరుతో పేద ప్రజల సొమ్ము దోచుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం

**-బిజెపి జిల్లా అధ్యక్షులు రఘునాథ్**




మంచిర్యాల, ప్రభాతవార్త:

విద్యుత్ బిల్లులపై రాష్ట్ర ప్రభుత్వం ఏసిడి ఛార్జీలు వసూలు చేసి పేద ప్రజల సొమ్మును దోపిడి చేయడాన్ని నిరసిస్తూ ఏసిడి ఛార్జీలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ రోజు బిజేపి ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి, నాయకులు, కార్యకర్తలు మంచిర్యాల పట్టణంలోని బెల్లంపల్లి చౌరస్తాలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరగింది. శాంతియుతంగా నిరసన చేస్తున్న రఘునాథ్‌ను, బిజేపి నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం జరిగింది. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ ఏసిడి ఛార్జీల పేరుతో ఈ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కష్టాన్ని దోచుకుంటుంది అని అన్నారు. పేద ప్రజలకు న్యాయం చేయాలని పోరాటం చేస్తున్న బిజేపి నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం ఈ రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ పాలనకు నిదర్శం అని అన్నారు. ఈ రాష్ట్రంలో నిరసన తెలిపే స్వేచ్ఛ కూడా లేకుండా పోయింది అని అన్నారు.గతంలో డెవలప్‌మెంట్ ఛార్జీల పేరుతో వేల రూపాయల బిల్లులు వసూలు చేసి ఇప్పుడు మళ్లీఏసిడి ఛార్జీల పేరుతో మరోకసారి ఈ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల రక్తాన్ని దోపిడి చేస్తుంది. అని అన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ పంపిణీ సంస్థలకు బకాయిలు చెల్లించ ˇకపోవడంతో విద్యుత్ సంస్థలు పేద ప్రజల డబ్బును దొచుకుంటుంది అని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఏసిడి ఛార్జీలను రద్దు చేయాలని అదే విధంగా పెంచిన విద్యుత్ ఛార్జీలను వెంటనే ఉపసం హరించుకొవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పేద ప్రజల పక్షాన ఛార్జీలు రద్దు చే వరకు ఉద్యమిస్తామని హెచ్చరించారు.

ఈ కార్య క్రమంలో పట్టణ అధ్యక్షులు వంగపల్లి వెంకటేశ్వర్ రావు, పెద్దపల్లి పురుషోత్తం, రజినీష్‌జైన్, పట్టి వెంకట కృష్ణ, జోగుల శ్రీదేవి, ముదాము మల్లేష్, లక్ష్మి నారాయణ, రాజబాబు, బల్ల రమేష్, పల్లి రాకేష్, రెడ్డిమల్ల అశోక్, రాకేష్ రేణ్వ, నాగుల రాజన్న, పచ్చ వెంకటేశ్వర్లు, హేమంత్ రెడ్డి, శరత్, వినోద్, చక్రి, లావణ్య, రయెల్లి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.


# మంచిర్యాల వార్త



## నేటి నుంచి గూడెం సత్యనారాయణ స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**-ముఖ్య అతిథులుగా ఎంపీ వెంకటేష్ నేత, స్థానిక ఎమ్మెల్యే దివాకర్ రావు**

దండేపల్లి రూరల్, ప్రభాతవార్త:





దండేపల్లి మండలం గూడెం శ్రీ రమాసహిత సత్యనారాయణ స్వామి దేవలయంలో ఈ నెల 30 నుంచి వచ్చే నెల 6వ తేదీ వరకు బ్రహ్మోత్స వాలు నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో శ్రీనివాస్ పేర్కోన్నారు. ఈ నెల 30వ తేదీ నుంచి 1వ తేదీ వరకు దీక్ష కంకణ, విశ్వక్సే నారాధన తదితర కార్యక్రమాలు ఉంటాయి2వ తేదీ సాయంత్రం 5గం॥లకు స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా జరుగుతుందని తెలిపారు. 3వ తేదీ ఉదయం పూజా కార్యక్రమాల అనంతరం సాయంత్రం 6గం॥లకు హోమం 4న సాయంత్రం నిత్యహోమం, బలిహరణం కార్యక్రమాలుంటాయని పేర్కోన్నారు. 5న పౌర్ణమి సందర్భంగా మహా జాతర6వ తేదీ స్వామివారి రథోత్స వం, సప్తాహ భజన, ఏకాంత సేవతో బ్రహ్మోత్స వాలు ముగుస్తాయని తెలిపారు. కళ్యాణం అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశామన్నారు. ముఖ్య అతిథులుగా ఎంపీ వెంకటేష్ నేత, ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావులు హాజరుకానున్నారు. భక్తులు కళ్యాణం వేడుకల్లో పాల్గొనే వారు రూ.500 చెల్లించాలన్నారు. కళ్యాణంలో పాల్గొనే దంపతులకు ఒక ఉత్తరీయం, 2 కనుములు లడ్డు ప్రసాదం అంద జేయనున్నట్లు ఈవో, ఆలయ వ్యవస్థాపక కుటుంబ సభ్యులు గోవర్ధన రఘుస్వామి తెలిపారు.

## గిరిజన హాస్టల్ వర్కర్ల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

**- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్**

**- ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేత**

నస్పూర్, ప్రభాతవార్త:



గిరిజన హాస్టల్ వర్కర్ల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ అన్నారు. తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాల, హాస్టల్స్ అవుట్ సోర్సి ంగ్, డైలీ వేజెస్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ఆదివారం మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ సమావేశాల్లో జిల్లాలోని గిరిజన హాస్టల్ వర్కర్స అవుట్ సోర్సి ంగ్, డైలీ వేజ్ వర్కర్ల సమస్యలపై ప్రభుత్వంతో మాట్లాడి, సమస్యలు పరిష్కారం చేయాలని ఎమ్మెల్యేను కోరినట్లు తెలిపారు. గత 5నెలలుగా వేతనాలు ఏరియర్స్‌తో సహా చెల్లించాలని, తపాలా శాఖ ప్రవేశపెట్టిన 10లక్షల రూపాయల ఇన్సూరెన్స్ పాలసీని ఐటిడీఏ అధికారులు ప్రీమియం చేయించి కార్మికులకు అమలు చేయాలని, జజివో 60ప్రకారం వేతనాలు చెల్లించాలని, పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వర్కర్స యూనియన్ నాయకులు రాజన్న, అరుణ, వజ్రమ్మ, ప్రేమ్ కుమార్, మహేష్, రాజ్ కుమార్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికులకు ఇచ్చి హామీలను నెరవేర్చాలి

**-బిజెపి జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్**

నస్పూర్, ప్రభాతవార్త:

2018 ఎన్నికల సమయంలో సింగరేణి కార్మికులకు ఇచ్చిన హామీలు ముఖ్యమంత్రి కేసిఆర్ తక్షణమే నెరవేర్చాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్ అన్నారు. గడప గడపకు బిజెపి కార్యక్రమంలో భాగంగా ఆదివారం నస్పూర్ పట్టణంలోని శిర్కే కాలనీలో రఘునాథ్ పర్యటించారు. ఈ సందర్భంగా రఘునాథ్ సింగరేణి కార్మికుల కుటుంబాలను కలిసి వారి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మికుల కాలనీలో స్వచ్ఛమైన త్రాగునీటి సరఫరా, రహదారులు, డ్రైనేజీలు అభివృద్ధి చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సత్రం రమేష్, ఈర్ల సదానందం, ఆనంద్ కృష్ణ, మహేష్, వెంకటేష్, బల్ల రమేష్, చక్రి, రమేష్, పాషా, మహేష్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## డివైడర్‌ను ఢీ కొట్టి ట్రాలీ బోల్తా

**-పలువురికి గాయాలు**

లక్షెట్టిపేట, ప్రభాతవార్త:



మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేటలో మిషన్ భగీరథ పనుల నిమిత్తం కూలీలతో వెలుతున్న టాటాఏస్ ట్రాలీ వాహనం అదుపు తప్పి డివైర్న్ ఢీ కొని బోల్తా పడింది. ఈ ప్రమాదంలో అందులో ప్రయాణిస్తున్న ఇరవై మందిలో నలుగురికి తీవ్ర గాయాలు కాగా, పదహారు మంది స్వల్ప గాయాలతో బయటపడ్డారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించి, ప్రమాదంకు గల కారణాలపై దర్యాప్తు చేపట్టారు.

## లక్షెట్టిపేట నేతకాని కుల సంఘం మండల హడ్ కమిటీ ఎన్నిక

లక్షెట్టిపేట, ప్రభాతవార్త:



లక్షెట్టిపేట మండలంలోని ఉన్నటువంటి నేతకాని కుల సంఘం ఆధ్వర్యంలో మండల హడ్ కమిటీని ఎన్నుకున్నట్లు రాష్ట్ర నేతకాని సంఘం నాయకులు పేర్కోన్నారు. ఈ సందర్భంగా స్థానిక విశ్రాంతి భవనంలో ఏర్పాటు చేసిన నేతకాని కులసంఘం సమావేశంలో హడ్ కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీలో సభ్యులుగా పురుగు అశోక్, జాడి సుధాకర్, జాడి రమేష్, కుమార్, రత్నం రాజలింగు, దుర్గం బానయ్యను ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పొట్టాల నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి ముడిమడుగుల శ్రీనివాస్, మండల గౌరవ అధ్యక్షులు రామటెంకి రాజలింగు, రాష్ట్ర నాయకులు పెరుగు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి

**-సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్**

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త:



రామకృష్ణాపూర్ సీపీఐ పార్టీ కార్యాలయంలో ఆదివారం రోజున కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న స్థానిక సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహించాలని, ముఖ్యంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని, అర్హులైన వారికి డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇవ్వాలని, మందమర్రి రామకృష్ణాపూర్ మున్సిపాలిటీలో ఉన్న సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఇప్పాకాయల లింగయ్య, సుదర్శన్, మిట్టపెల్లి శ్రీనివాస్, నియోజకవర్గ కార్యదర్శి మిట్టపెల్లి పౌల్, సీపీఐ జిల్లా సమితి సభ్యులు పెర్క సంపత్, పెండ్యాల కమలమ్మ, నక్క వెంకటస్వామి, ఏఐటీయుసి జిల్లా అధ్యక్షుడు ఎండీ అక్బర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి చివరి ఆయకట్టుకు సాగునీరందాలి

## - ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖాశ్యామ్ నాయక్‌కు వినతి

ఖానాపూర్, ప్రభాతవార్త :

ఖానాపూర్ నియోజకవర్గంలోని ప్రతీ చివరి ఆయకట్టు వరకు సాగునీరందించాలని జలసాధన కమిటి ఆధ్వర్యంలో ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖాశ్యామ్ నాయక్‌కి ఆదివారం రోజు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జలసాధన కమిటి సభ్యులు మాట్లాడుతూ సరస్వతి కెనాల్ డి27,28 లకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందడం లేదని, ఖానాపూర్,కడెం, పెంబి మండలాల్లో అనేక గ్రామాలు బీడు భూములుగా ఉన్నాయన్నారు. ఖానాపూర్ మండలం ఎక్బాల్‌పూర్ నుంచి కడెం మండలం పెద్దూర్ గ్రామం వరకు 13 వేల ఎకరాలు ఉందని, ఈ భూములకు సాగునీరు అందడం లేదన్నారు. దీనిని రీడిజైన్ చేయాలని, డి27,28 ల ద్వారా కొమ్ముతాండ, తుమ్మ గూడెం, నచ్చన్ ఎల్లాపూర్, కొత్తమద్దిపడగ, తది తర గ్రామాలకఉ నీరు అందడం లేదు. సదర్‌మాట్ బ్యారేజీ నుంచి ప్రస్తుతం సదర్మాట్ వరకు ప్రత్యేక క ఎనాల్ ఏర్పాటు చేయాలని ఎమ్మె ల్యేకు వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే స్పందించి ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం చేయాలని, అసెంబ్లీ సమావేశాలలో సిఎంను కలిసి దృష్టికి తీసుకువెళ్దామని మీ కమిటి రావాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసి జిల్లా నాయకులు సునారికారి రాజేష్, ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి అల్లెపు పీటర్, సహాయ కార్యదర్శి బుక్య సురేందర్, బిసిపి రాష్ట్ర నాయకులు పసుపుల వెంకన్న, ఏఐకెఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు గోపి నర్సయ్య, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు బుక్య రమేష్, అడ్వకేట్ పసుపుల రాజలింగం, ఏఐకెఎంఎస్ జిల్లా నాయకులు గోనె స్వామి, జి.ప్రసాద్, రేగుల గంగన్న, బోడకుంటి రాజమల్లు, తదితరులు పాల్గొన్నారు.



# నిర్మల్ వార్త



## గౌతమబుద్ధుని విగ్రహావిష్కరణ

ముధోల్, ప్రభాతవార్త :



లోకేశ్వరం మండలంలోని కనకాపూర్ గ్రామంలో అంబేద్కర్ సంఘం ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన 25 అడుగుల గౌతమ బుద్దుని విగ్రహాన్ని ఆదివారం రోజు రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ మనుమడు, భారతీయ బౌద్ధ మహాసభ జాతీయ కార్య నిర్వాహక అధ్యక్షుడు భీంరావు యశ్వంత్‌రావు అంబేద్కర్, బౌద్ధ బిక్షువులు, ముధోల్ ఎమ్మెల్యే జి.విఠల్‌రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజహితం కోసం సర్వ సుఖాలను త్యాగం చేసిన మహోన్నతుడు గౌతమబుద్ధుడని కొనియాడారు. మానవ వికాసానికి హేతుబద్ధమైన గొప్ప జీవన మార్గాన్ని ఆయన ప్రపంచానికి అందించారని కీర్తించారు.

## బీఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు

ఖానాపూర్, ప్రభాతవార్త :



ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖాశ్యామ్‌నాయక్ తన నివాసంలో కడెం మండలానికి చెందిన మీసాల సత్తన్న, తన అనుచర వర్గం ఎమ్మెల్యే ఆజ్మీర రేఖాశ్యామ్‌నాయక్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అధికార పార్టీ చేస్తున్న ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై నియోజకవర్గంలో ఎమ్మెల్యే రేఖాశ్యామ్‌నాయక్ చేస్తున్న అభివృద్దిని చూసి బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కడెంకి చెందిన పలువురు నేతలు, కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు, ఏఆర్ఎస్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## బుద్ధ పౌర్ణిమని సెలవుదినంగా ప్రకటించాలి

ముధోల్, ప్రభాతవార్త :




బుద్ధ పౌర్ణిమని పురస్కరించుకుని యావత్ ప్రపంచం సెలవుగా ప్రకటించి ఘనంగా నిర్వహిస్తారని, అలాంటిది తెలంగాణ ప్రభుత్వం బుద్ధ పౌర్ణిమ రోజున సెలవు ప్రకటించకపోవడం విడ్డూరంగా ఉందని, భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ మనుమడు భీంరావు యశ్వంత్ రావు అంబేద్కర్ ఆవేదన వ్యక్తం చేశారు. ముధోల్ మండలంలోని కనకాపూర్‌లో గౌతమబుద్దుని విగ్రహం ఆవిష్కరణలో భాగంగా ఆదివారం భైంసా పట్టణానికి చేరుకుని బస్టాండ్ ముందర గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి కొవ్వొత్తులతో నివాలులర్పించారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణలో బౌద్దులకు సరైన గౌరవం దక్కడం లేదని, బౌద్ధ పౌర్ణిమను సెలవుగా ప్రకటిస్తేనే ఆ గౌరవం దక్కుతుందన్నారు. అనంతరం కనకాపూర్ గ్రామంలో భగవాన్ బుద్ధ విగ్రహ ప్రతిష్టాపణకై బయలుదేరి వెళ్లారు. ఈయనవెంట బిఎస్పీ నాయకులు ఉన్నారు.

## వార్త క్యాలెండర్ ఆవిష్కరణ

పెంబి, ప్రభాతవార్త :



తెలుగు ప్రముఖ జాతీయ దినపత్రిక వార్త 2023 క్యాలెండర్‌ను ఆదివారం రోజు మండల కేంద్రంలో ఎస్సై రజినీకాంత్, మండల నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయుడు నారపాక రాజేంధర్, అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు గోదూరి బద్దయ్య, సొన్న రాజేంధర్, బిజెపి జిల్లా నాయకులు చైతన్య, గ్రామస్థులు అబ్దుల్ ఖాసిం, సాయికిరణ్, శేఖర్, టీకాజీ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి

### - దీక్ష కళాశాల ప్రిన్సిపాల్ వెంకట్‌రెడ్డి

### - నిర్మల్‌లో దీక్ష గ్లోరియస్ ఫేస్ట్-2023 వేడుకలు

నిర్మల్, ప్రభాతవార్త :

విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని నిర్మల్ పట్టణంలోని దీక్ష జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకట్‌రెడ్డి అన్నారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఆదివారం హంగామా కార్యక్రమాన్ని నిర్వహించారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థుల వీడ్కోలు సందర్భంగా దీక్ష జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో పట్టణంలోని మయూరి కన్వెన్షన్‌హాల్‌లో దీక్ష గ్లోరియస్ పెస్ట్-2023 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానంతో పాటు దేశానికి సేవచేసిన మహనీయుల చరిత్రను చదవాలని తెలిపారు. జీవితంలో ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని దానిపై తపనపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జె.రవికిరణ్, దిలావర్‌పూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల తెలుగు అధ్యాపకులు సత్యపాల్‌రెడ్డి, దీక్ష కళాశాల డైరెక్టర్లు ప్రమోద్‌రావు, శంకర్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రావణ్‌కుమార్, అధ్యాపకులు రాజేష్, రాఉ, ప్రవీణ్ పాటిల్, రాజేశ్వర్‌రావు, భరత్, నర్సయ్య, మహేష్,రత్నమాల, శిరీష, నవీన్, వందన, విద్యార్థులు పాల్గొన్నారు.





## పోచమ్మతల్లికి చలిబోనాలు

నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా కేంద్రంలో మహిళలు అత్యంత భక్తిశ్రద్దలతో పోచమ్మ దేవతకు ఆదివారం చలిబోనాలను ఘనంగా సమర్పించారు. ముందు రోజు రాత్రి మహిళలు స్నానమాచరించి కొత్త కుండలో బోనం వండి తెల్లవారుజామున ఉదయం అత్యంత భక్తిశ్రద్దలతో అమ్మవారికి చలిబోనం నైవేద్యంగా సమర్పించి మొక్కులు తీర్చుకోవడం ఆనవాయితీగా వస్తోంది. కుటుంబ సమేతంగా పోచమ్మతల్లికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఇంటిల్లిపాది ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నారు. ఈద్‌గాం, శివాజీనగర్‌లో పురాతన ప్రసిద్దిగాంచిన శ్రీశ్రీశ్రీ నల్లపోచమ్మతల్లి ఆలయంలో బోనాలు సమర్పించేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

## సమత సుదర్శన్‌కు సన్మానం

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



మండలంలోని పంచగుడి గ్రామంలో దళిత బహుజన సంఘాల ఆధ్వర్యంలో ఫుడ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా డైరెక్టర్ సమత సుదర్శన్‌ను ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో పదవి రావడం సంతోషంగా ఉందన్నారు. ప్రజలకు సేవ చేయడానికి ముందు ఉంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రజక సంఘం కోకన్వీనర్ సుంకెట పోశెట్టి, గంగపుత్ర సంఘం నిర్మల్ జిల్లా ఉపాధ్యక్షులు మేకల సాయెంధర్, ముదోల్ నియోజకవర్గం బిఎస్పీ మాజీ అధ్యక్షులు నల్ల రవి, బాతూరి భూమన్న, దేవదాస్, జంగ్మె అజయ్‌లు పాల్గొని సన్మానించారు.

## ఎమ్మెల్యే విఠల్‌రెడ్డికి ఆహ్వానం

ముధోల్, ప్రభాతవార్త :

నిజామాబాద్ జిల్లా నవీపేట్ మండలం యంచ గ్రామంలోని శ్రీఓం జగదాద్రి దేవాలయ బ్రహ్మోత్సవాలు ఈనెల 30 ఫిబ్రవరి 5 వరకు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆహ్వానపత్రికను శ్రీఓం పంచశక్తి పీఠం ట్రస్ట్ సభ్యులు ముధోల్ ఎమ్మెల్యే జి.విఠల్‌రెడ్డి, జడ్పి వైస్ చైర్మెన్ సాగరబాయి రాజన్నకు అందజేశారు.

# ట్రైనింగ్ సెంటర్‌ను ప్రారంభించిన మంత్రి కొప్పుల ఈశ్వర్






**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ఎడ్యుకేషనల్ సొసైటీ వారి స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్, జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ డా.చంద్రశేఖర్‌గౌడ్, జెడ్పి వైస్ చైర్మన్ హరిచరణ్‌రావు, కౌన్సిలర్ అనుమల్ల జయశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

# ఓదెల మల్లన్న శివరాత్రి బ్రహ్మోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రి కొప్పుల ఈశ్వర్



**ఓదెల, ప్రభాత వార్త:** ఓదెల మండలంలో పెద్దపల్లి జిల్లాలోనే అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ మల్లిఖార్జున స్వామి దేవస్థానంలో నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల పోస్టర్‌ను శనివారం సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆవిష్కరించారు. మంత్రిని ఆలయ చైర్మన్ ఆలయ ఈవో ధర్మకర్తలు సన్మానించి స్వామివారి చిత్రపటం అందజేవారు. అలాగే ఫిబ్రవరి 9న ఓదెల మల్లిఖార్జున దేవాలయంలో వీరభద్ర స్వామి దేవాలయం, బంగారు పోచమ్మ, మదన పోచమ్మ, కోనేరులను ప్రారంభించే కార్యక్రమాలకు హాజరుకావాలని వారికి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మేకల మల్లేష్ యాదవ్, ఈఓ బి. సదయ్య, ధర్మకర్తలు ఆరెల్లి మొండయ్య, మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్, బత్తుల రమేష్, కర్రె కుమారస్వామి, ఆలయ పూజారి వీరభద్రయ్య, జూనియర్ అసిస్టెంట్ ముద్దసాని కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణ, నిబద్ధతతో ప్రజల మన్ననలను పొందేలా పనిచేయాలి





**- ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి.. నిత్య జీవనంలో యోగా, వాకింగ్ ఒక భాగం చేసుకోవాలి - జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్**

**తంగళపల్లి, ప్రభాతవార్త :** క్రమశిక్షణ, నిబద్ధతతో ప్రజల మన్ననలను పొందేలా పనిచేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ అన్నారు. సిరిసిల్ల పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్, సివిల్ పోలీసు సిబ్బంది, హోంగార్డు సిబ్బందికి వీక్లీ పరేడ్ నిర్వహించారు. ఈ పరేడ్‌కు జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ హాజరై గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం సిబ్బంది ప్రదర్శించిన ఆర్మ్స్ డ్రిల్, ఫుట్ డ్రిల్, లాఠీ డ్రిల్, ట్రాఫిక్ డ్రిల్, సిబ్బంది ప్రదర్శనను పరిశీలించారు. ఈ పరేడ్‌లో అదనపు ఎస్పీ చంద్రయనయ, డీఎస్పీ విశ్వప్రసాద్, ఆర్ఐలు కుమారస్వామి, రజనీకాంత్, యాదగిరి, సిఐలు అనిల్ కుమార్, ఉపేందర్, ఎస్ఐలు ఆర్ఎస్ఐలు, ఆర్మ్డ్ సిబ్బంది, సివిల్ సిబ్బంది, హోంగార్డు సిబ్బంది పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లా ఎస్పీని కలిసిన మంత్రి కొప్పుల ఈశ్వర్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా ఎస్పీగా నూతనంగా భాద్యతలు స్వీకరించిన భాస్కర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన మంత్రి కొప్పుల ఈశ్వర్,జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.

# అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి ఉంటాం

మొదటి పేజీ తరువాయి...

ప్రతి పురపాలికల్లో ఒకే చైర్మన్ ఉంటారని, జగిత్యాలలో ముగ్గురు చైర్మన్లు ఉన్నారాన్నారు.వీరి కుటుంబ పాలనతోనే కౌన్సిల్లో ఈ సమస్యకు తారితీసిందన్నారు. అయినా ఈ సమస్య పరిష్కారం దిశగా శ్రావణి ఏనాడు ప్రయత్నించలేదన్నారు.ప్రతి ఒబ్బందిని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చామని, ఓపిక పట్టాలంటూ మాకే హితబోధ చేశారని,ఎమ్మెల్యే సూచనలకు కట్టుబడి ఉన్నామని, అయినా పురపాలిక లో పాలనపరంగా కొత్తధనాన్ని చూపించాల్సిన చైర్మన్ శ్రావణి ఆ దిశగా పోలేదన్నారు. ఏండ్లుగా భరిస్తున్న కౌన్సిలర్లందరం అవిశ్వాస తీర్మానం కోరలేదన్నారు. పార్టీ మారేందుకు నిశ్చయించుకొన్న చైర్మన్ శ్రావణి ఎమ్మెల్యేపై ఆరోపణలు చేసిందని, చైర్మన్ ప్రెస్‌మీట్‌ను లైవ్‌లో ఎంపి అర్వింద్ టెలికాస్ట్ చేశారని, శ్రావణి ఆరోపణల వెనుక ఎవరున్నారో ప్రజలకు అర్థమైందన్నారు. అనంతరం కౌన్సిలర్ శివకేసరి బాబు మాట్లాడుతూ జగిత్యాల పట్టణం ఎన్నో ఎండ్లుగా అభివృద్ధికి నోచుకోలేని ఆవేదనతో ఎమ్మెల్యే సంజయ్ బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి జరగాలన్న లక్ష్యంతో పనిచేశారన్నారు. యువతలోని కొత్త ఆలోచనలు పురపాలిక అబివృద్ధికి తోడ్పడుతుందని భావించిన ఎమ్మెల్యే సంజయ్ యువతకు అవకాశం ఇచ్చారన్నారు. రాజకీయ అనుభవం లేని శ్రావణికి అధిష్టానం అవకాశం కల్పిస్తే మేమందరం మూకుమ్మడిగా అంగీకరించడం జరిగిందన్నారు. అవకాశాన్ని దుర్వినియోగం చేసుకున్న శ్రావణి,కౌన్సిలర్లు అందరూ లోలోనే ఇబ్బందులు పడుతున్నామని ప్రతి విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చామన్నారు.మున్సిపల్ చరిత్రలో లేని విధంగా శ్రావణి హాయాంలో మున్సిపల్‌పై ఏసిబిఐ దాడి జరిగిందని, గత మూడేండ్లుగా జగిత్యాల మున్సిపల్‌లో కమిషనర్లు పట్టుమని పదిరోజులు పనిచేయడం లేదని దీనికి ఎవరు బాధ్యులని ప్రశ్నించారు.అనంతరం కౌన్సిలర్ అడువాల జ్యోతి మాట్లాడుతూ తన తప్పులను కప్పి పుచ్చుకోనేందుకు ఎమ్మెల్యేపై శ్రావణి అనవసర ఆరోపణలు చేశారన్నారు. గత మూడేండ్లుగా ఎమ్మెల్యే




వేధిస్తున్న విషయం ప్రజల్లోకి ఎందుకు తీసుకుపోలేదని ప్రశ్నించారు.పార్టీ మారే ఆలోచనల్లో ఎమ్మెల్యేపై నిరాధార ఆరోపణలు చేశారన్నారు.ఎమ్మెల్యే సంజయ్ పద్మశాలిలకు ఇచ్చారన్న విషయం శ్రావణి గుర్తుచేసుకోవాలన్నారు. బిజెపి కనుసన్నల్లోనే శ్రావణి ఎపిసోడ్ నడిచిందని, పార్టీ మారేందుకే మారాలని అనవసర ఆరోపణలను ఎమ్మెల్యేపై చేయడం దురదృష్టకరమని కౌన్సిలర్ రాము అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌లు బండారి రజని, తోట మలికార్జున్, తరున్నమ్, అనీస్‌కు తేజ, చదువుల తిరుపతమ్మ,ముస్కు నారాయణరెడ్డి, సమండ్ల వాణి, బద్దం లత, బోడ్ల జగదీష్, కూతురు రాజేష్,ఆరుముల్ల నర్సమ్మ, జంబర్తి రాజ్‌కుమార్, కూతురు పద్మ,శ్రీకాంత్,చుక్క నవీన్, ఆస్మా అంజూమ్, సిరికొండ భారతి, పంబాల రామ్‌కుమార్, కొలగాని ప్రేమ లత, కోరే గంగమల్లు, పిట్ట ధర్మరాజు,క్యాదాసు నవీన్, ఎస్‌కె.చాంద్, వానరాసి మల్లవ్వ, అల్లె గంగాసాగర్, మేక పద్మావతి,ఒద్ది శ్రీలత, దాసరి లావణ్య, సిరికొండ పద్మ, ఒల్లెపు రేణుక, బాలే లతతో పాటు పలువురు ఉన్నారు.

# పశువైద్య శాఖలో విశిష్ట సేవలకు ప్రతిభాకు గుర్తింపు



**జగిత్యాల,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లాలో పశువైద్య పశు సంవర్ధక శాఖ ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో ప్రతిభకు విశిష్ట సేవలకు గుర్తింపు లభించింది. ఈ మేరకు 74వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ జి.రవి,ఎస్పీ సింధూ శర్మ,పశు వైద్య,పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి డా.టి గోపాలకృష్ణమూర్తి, అసిస్టెంట్ డైరెక్టర్ జిల్లా అధికారి డా.బోనగిరి నరేష్ చేతుల మీదుగా పశువైద్య సబ్ సెంటర్ పైడిమడుగు మండలం కోరుట్లతో పనిచేస్తున్న కందుకూరి పూర్ణచందర్ వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ ప్రాథమిక పశువైద్య సెంటర్ రాఘవపేట్ మండలం మల్లాపూర్‌లో పనిచేస్తున్నటువంటి బుర్ర రవి, వెటర్నరీ అసిస్టెంట్ విశిష్ట సేవలు అందించినందుకు ప్రభుత్వం తరపున ఉత్తమ ఉద్యోగులుగా ప్రశంస పత్రాలు అందుకున్నారు.వివిధ గ్రామాల్లోని పాడి రైతులు ప్రజలు గొల్ల కురుమ యాదవ ప్రెసిడెంట్లు,రైతు సంఘం నాయకులు, వివిధ ప్రభుత్వ సంఘ నాయకులు తదితరులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

మొదటి పేజీ తరువాయి...

జగిత్యాల జిల్లా ఎస్పీగా నియమించబడిన భాస్కర్ శనివారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సింధూ శర్మ నుండి భాస్కర్ బాధ్యతలు స్వీకరించారు. సింధూశర్మ మామూనూర్ 4వ పోలీస్ బెటాలియన్‌కు బదిలీ కాగా జగిత్యాల ఎస్పీగా వచ్చిన భాస్కర్‌కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.జిల్లా పోలీస్ కార్యాలయానికి చేరుకున్న ఎస్పీ భాస్కర్‌కు సాయుధ పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. జిల్లా పోలీస్ అధికారులు నూతన ఎస్పీని మర్యాదపూర్వకంగా కలుసుకున్న డిఎస్పీలు రత్నపురం ప్రకాష్, రవీంధర్‌రెడ్డి, రాఘవేంధర్‌రావు, ఎస్బీఐ శ్రీనివాస్, సిఐలు పుష్పగుచ్చాలు ఇచ్చి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ భాస్కర్ మాట్లాడుతూ సామాన్య ప్రజలకు నాతో పాటు మా అధికారుల చేత కూడా సేవలందించడంలో కృషి చేస్తానని తెలిపారు. జిల్లా పరిధిలోని సామాన్యుడిని దృష్టిలో పెట్టుకొని వారికి భరోసా కలిగించే విధంగా పోలీసింగ్ వుంటుందని, శాంతి భద్రతల విషయంలోనూ కఠినంగా వుంటామని పేర్కొన్నారు. ఎవరైన శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని,చర్యలు తప్పవని, విద్వేషాలను రెచ్చ గొట్టేవారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని ఎస్పీ తెలియజేశారు.